ప్రజాశక్తి

సోమవారం 29 జనవరి 2024 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

వేగంగా ఎన్నికల కసరత్తు

నేడో,రేపో తహశీల్దార్లకు బదిలీ ఉత్తర్వులు - భారీగా ఎంపిడివోల స్థానచలనం - కొనసాగుతున్న సిఐ,ఎస్‌ఐల మార్పులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల కసరత్తు వేగం పుంజుకుంది. ఓటర్ల తుది జాబితాలను ముద్రించి అధికారులు అన్ని రాజకీయ పార్టీలకు అందించారు. మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అధికారుల బదిలీల ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల కసరత్తులో భాగంగా జిల్లా స్థాయి నుంచి మండల స్థాయి వరకు కీలకమైన అధికారులను బదిలీ చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో మూడేళ్లకు మించి పనిచేసిన వారు, సొంత జిల్లాకు చెందినవారికి బదిలీ చేస్తున్నారు. ఇప్పటికే పోలీసుశాఖలో సిఐలు, ఎస్‌ఐలు బదిలీల పరంపర కొనసాగుతోంది. ఇప్పటివరకు గుంటూరు రేంజి పరిధిలో 40 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, జిల్లా పరిధిలో 30 మంది సబ్ ఇన్‌స్పెక్టర్ల బదిలీ అయ్యారు. జిల్లాలోని నర్సరావుపేట, తెనాలి, మంగళగిరి, గుంటూరు, పిడుగురాళ్ల తదితర మునిసిపాలిటీల్లో కమిషనర్లు, అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు 10 మంది బదిలీ అయ్యారు. తాజాగా ఎంపీడీవోలను జోనల స్థాయి బదిలీకి ఉత్తర్వులు ఇచ్చారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో పనిచేసే వారిని ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు పంపుతున్నారు. ఈ రెండు జిల్లాల్లో ఉన్న వారిని గుంటూరు జిల్లాలోని వివిధ మండలాలకు బదిలీ చేస్తున్నారు. జిల్లా స్థాయిలో డిప్యూటీ కలెక్టర్లు, ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సంబంధించి కూడా ఈనెల 31లోపు ఉత్తర్వులు రానున్నట్టు తెలిసింది. వచ్చే నెల 10వ తేదీలోగా అన్ని మండలాల్లో తహశీల్దార్లు, ఎంపీడీవోలు, సిఐలు, ఎస్‌ఐలు, మునిసిపల్ కమిషనర్ల బదిలీల ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొంతమంది ఐఎఎస్ అధికారులను కూడా ఉమ్మడి జిల్లా నుంచి బదిలీ అవుతారని తెలిసింది. మండలాల్లో తహశీల్దార్ల బదిలీలకు సంబంధించి రెండు రోజుల్లో ఉత్తర్వులు రానున్నట్టు అధికార వర్గాల్లో ప్రచారం జరుగుతోంది.

మరోవైపు జగనన్న కాలనీల్లో ఇళ్ల పట్టాలు పొందిన వారికి సోమవారం నుంచి రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభం కానుంది. సచివాలయాల్లో రిజిస్ట్రేషన్‌లను చేసేందుకు అధికారులు కసరత్తు పూర్తి చేశారు. తహశీల్దార్ల బదిలీకి ముందే ఈ ప్రక్రియను ముగించాలని నిర్ణయించారు. ఈనెల 9వ తేదీ కల్లా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను ముగించాలని ప్రభుత్వం ఆదేశించిందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.రాజకుమారి ప్రజాశక్తి ప్రతినిధికి తెలిపారు. తహశీల్దార్‌ల బదిలీ ఉత్తర్వులు వచ్చినా 9వ తేదీ తరువాత రిలీవ్ చేసే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం మూడేళ్ల దాటిన జిల్లా అధికారులు జిల్లా స్థాయిలో ఆరుగురు ఉన్నారు. సొంత జిల్లాకు చెందిన అధికారులు కూడా మరో నలుగురు ఉన్నారని సమాచారం. డిప్యూటీ కలెక్టర్లు, డిఎస్‌పి స్థాయిలో సొంతజిల్లావారు లేకపోయినా మూడేళ్లుగా పనిచేస్తున్న వారు ఉన్నారు. కొన్ని నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారుల పోస్టులు ఇంకా భర్తీ చేసేందుకు వారం రోజుల వ్యవధిలోనే ఉత్తర్వులు వస్తాయని భావిస్తున్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డి

కమిటీపై మాట తప్పిన అధికారులు

- ప్రస్తుత ధరల ప్రకారమే నష్టపరిహారం ఇవ్వాలి
- కోల్ట్‌స్టోరేజీ దగ్ధం ఘటనలో బాధిత పసుపు రైతులు
- రైతు సంఘం ఆధ్వర్యంలో సమావేశం - కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - దుగ్గిరాల

కోల్డ్ స్టోరేజీ దగ్ధమైన ఘటనలో పంటను కోల్పోయిన రైతులకు పరిహారం విషయమై జెసి ఆధ్వర్యంలో కమిటీ వేస్తామనే కలెక్టర్ హామీ నెరవేరలేదని రైతు సంఘం నాయకులు, బాధిత రైతులు ఆవేదన వెలిబుచ్చారు. స్థానిక శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన రైతుల సమావేశం టర్మరిక్ అసోసియేషన్ హాలులో రైతు సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. తొలుత రైతులు ప్రదర్శనగా సమావేశానికి వచ్చారు. సమావేవంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వి.కృష్ణయ్య, కె.ప్రభాకర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు జె.శివశంకరరావు మాట్లాడారు. ప్రతి సంవత్సరం ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకృతి విపత్తుల నిధి కింద ప్రకృతి వైపరీత్యాలు, వివిధ రకాల కారణాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు రూ.3500 కోట్లు కేటాయిస్తుందని హామీనిచ్చినా ఎక్కడా ఒక్క రూపాయి కూడా చెల్లించలేదన్నారు. ఎంతో కష్టపడి పసుపును పండించిన రైతులు పంటకు మంచి ధర వస్తుందని నిల్వ చేసుకున్నారని, అయితే అదికాస్త బూడిదైందని ఆవేదన వెలిబుచ్చారు. బాధిత రైతులకు పరిహారం కోసం రైతు సంఘం పోరాడుతుందన్నారు. బాధిత రైతులకు ప్రస్తుత మార్కెట్ ధరల ప్రకారం నష్టపరిహారంతోపాటు వారి రుణాలపై వడ్డీ కూడా రద్దు చేయాలని కోరారు. బాధితులకు పరిహారం విషయమై జిల్లా కలెక్టర్‌ను ఇటీవల రైతులతో

2లో

టిడిపి ప్రచారంపై వైసిపి రాళ్ల దాడి

3లో

పోలీసులు కొడతారనే భయంతో మత్స్యకారుడు ఆత్మహత్య

వార్త మెయిన్‌లో

పోలీస్‌స్టేషన్ ఎదుట బంధువుల ధర్నా

నేడు వడ్లమూడికి చంద్రబాబు రాక

ప్రజాశక్తి - చేబ్రోలు

టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు సోమవారం మధ్యాహ్నం మండలంలోని వడ్లమూడికి రానున్నారు. సంగం దాణ ఫ్యాక్టరీ వద్ద స్థలంలో రా కదలిరా సభలో ఆయనపాల్గొంటారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ - రా కదలిరా పేరుతో నిర్వహిస్తున్న ఈ సభలో చంద్రబాబు కీలక ఉపన్యాసం చేయనున్నారు. చంద్రబాబు పర్యటనను పురస్కరించుకుని చేబ్రోలుమండలంలో భారీ ఏర్పాట్లు చేశారు. బుడంపాడునుంచి అంగలకుదురు వరకు దారిపొడవునా భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఏర్పాట్లను ఆదివారం సాయంత్రం పార్టీ జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్, మాజీ ఎంపి కొనకళ్ల నారాయణ, నాయకులు నాగుల్‌మీరా, కోవెలమూడి రవీంద్ర, బి.రామాంజనేయులు, జనసేన నాయకులు వడ్రాణం మార్కండేయులు, మన్నవ సుబ్బారావు పరిశీలించారు. ఈ సందర్భంగా దూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ సభకు లక్షలాదిగా టిడిపి శ్రేణులు తరలివస్తాయని చెప్పారు. రెండు నెలల తర్వాత రాష్ట్రంలో ప్రజా పాలన వస్తుందని, అందుకు ప్రజలంతా సిద్ధహయ్యాని అన్నారు. ఇదిలా ఉండగా నారాకోడూరులోని యాదవ సమాజం, సర్పంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 110 అడుగుల విద్యుత్ ప్రభను ఏర్పాటు చేశారు.

ఆలోచింప చేస్తున్న నాటికలు

రెండో రోజుకు గుంటూరు కళాపరిషత్ నాటకోత్సవాలు

8లో

జెడ్పీ ప్రాంగణంలో జ్యోతిబాపూలే విగ్రహం

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెడ్పీ ప్రాంగణంలోని పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం వద్ద పంచాయతీరాజ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావుపూలే విగ్రహాన్ని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, మచిలీపట్నం పోర్ట్ డైరెక్టర్ మేకతోటి దయాసాగర్, నవరత్నాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నారాయణమూర్తి ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమానికి పంచాయతీరాజ్ ఎస్ఇ జి.బ్రహ్మయ్య అధ్యక్షత వహించారు. జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే చిన్న వయస్సులో వివక్షత, ఎన్ని అవాంతరాలు ఎదురైనా చదువుకున్నారని అన్నారు. చదువు ద్వారా అణగారిన కులాల ఆర్థిక, సామాజిక స్థితి మారుతుందని విశ్వసించారని, తన భార్య సావిత్రిబాయి పూలేకు తాను చదువు చెప్పి, ఆమెను టీచర్‌గా చేసి, 1848లో అణగారిన



విగ్రహావిష్కరణలో పాల్గొన్న జెడ్పీ చైర్‌పర్సన్, తదితరులు

వర్గాల కోసం పాఠశాల ఏర్పాటు చేశారని వివరించారు. దయాసాగర్ మాట్లాడుతూ ఆ రోజుల్లో భూస్వాములు కౌలు కోసం రైతుల్ని వేధించి, బానిసలుగా మార్చే వారని, ఆ పరిస్థితిని

2లో

కమిటీపై మాట తప్పిన అధికారులు

మొదటి పేజీ తరువాయి

వెళ్లి కలిశామని, జాయింట్ కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేస్తామని వారు చెప్పినా ఇంతవరకు ఏ కమిటీనీ ఏర్పాటు చేయలేదుని అన్నారు. వివరాలు బయట పెట్టాలని అడిగినా అంగీకరించలేదన్నారు. బీమా ప్రీమియం చెల్లించిందీ లేనిదీ తెలియటం లేదని, ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు ఆదుకోవాలని కోరారు. సమావేశంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి బి.శ్రీనివాసరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జె.బాలరాజు, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి, మండల అధ్యక్షులు ఎన్.యోగేశ్వరరావు, నాయకులు కె.వెంకటేశ్వరరావు, వై.బ్రహ్మేశ్వరరావు, బి.మ్మిరెడ్డి, న్యాయవాది వై.స్టాలిన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేములపల్లి వెంకటరామయ్య కన్వీనర్‌గా, కాజా వెంకటేశ్వరరావు కో-కన్వీనర్ గా 25 మంది రైతులతో కమిటీ ఏర్పాటైంది. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే గ్రీవెన్స్‌లో నష్టపరిహారం కోసం అర్జీలు ఇవ్వాలని నిర్ణయించారు.

ఈ సందర్భంగా పలువురు బాధిత రైతులు మాట్లాడుతూ తమ ఆవేదనను వ్యక్తం చేశారు. తాడేపల్లికి చెందిన రైతు ఆళ్ల వెంకటప్పరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ చర్యలపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. జిల్లాలో ఇంత పెద్ద విపత్తు సంభవించినా సిఎం స్పందించలేదని, కనీసం మంత్రిని కూడా పంపలేదని అన్నారు. కొల్లూరు మండలం కిష్కిందపాలేనికి చెందిన కొల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజీ తగులబడినప్పటి నుండి బాండు తీసుకుని తిరుగుతున్నామని, ఇంతవరకు బీమా చేసినది లేనిది తెలియలేదని అన్నారు. 200 బస్తాలు నిల్వ చేశామని, ప్రస్తుత ధరల ప్రకారం రూ.20 లక్షలు నష్టమని చెప్పారు. కొల్లిపర మండలం వల్లభాపురానికి చెందిన మహిళా రైతు లంకిరెడ్డి సీతామహాలక్ష్మి మాట్లాడుతూ ప్రతిఏటా పంటను కోల్డ్ స్టోరేజ్‌లో నిల్వ చేస్తామని, ధర వచ్చిన తర్వాత అమ్ముకుంటామని చెప్పారు. ఈసారి 10 బస్తాలు నిల్వ చేయగా మొత్తం కాలిపోయిందని, దాదాపు రూ.లక్ష నష్టమని వాపోయారు. సత్తెనపల్లి మండలం కొమెరపూడికి చెందిన రైతు లక్కిరెడ్డి భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రమాదం సంభవించిన తర్వాత రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డిని కలిశామని, సమస్య పరిష్కారం కాకపోతే పదిమంది రైతులతో కలిసి రండి కేంద్రమంత్రి బీమా మొత్తం త్వరగా అందచేట్లు చూస్తామని చెప్పారని అన్నారు. పెదకాకాని మండలం నంబూరుకు చెందిన రైతు మందాల ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ 2020లో 750 బస్తాలు నిల్వ ఉంచామని, ప్రతి నాలుగేళ్లకోసారి ధర పెరుగుతుందని, అందుకే ఈ ఏడాదీ భావించి నిల్వ చేయగా ప్రమాదం జరిగిందని, రూ.65 లక్షల వరకూ నష్టం వచ్చిందని తీవ్ర ఆవేదనకు గురవుయ్యారు.

జెడ్పీ ప్రాంగణంలో జ్యోతిబాపూలే విగ్రహం

మొదటి పేజీ తరువాయి

గమనించి రైతుల పక్షాన పోరాడారని అన్నారు. పంచాయతీరాజ్ ఎస్ఇ బ్రహ్మయ్య మాట్లాడుతూ కార్మికులకు పని గంటలు తగ్గించాలని, విశ్రాంతి సమయం, సెలవులు ఇతర సదుపాయాల కోసం పోరాడారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ ఆర్.సురేష్, జెడ్పీ సిఇఒ మోహన్‌రావు, బాపట్ల డిపిఆర్ ఇఒ హరే రామకృష్ణ, పిఐయు డివిజన్ ఈఈ జెడ్.రమేష్, రిటైర్డ్ ఇఇలు డి.నరసింహారావు, మారుతిరామ్, ఎపి పంచాయతీరాజ్ ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కనపర్తి సంగీతరావు, డిప్లోమా ఇంజినీర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ రత్నప్రసాద్ పాల్గొన్నారు.

వైసిపిలోకి మాజీ ఎంపిటిసి

ప్రజాశక్తి - మంగళగిరి : కృష్ణాయపాలెం మాజీ ఎంపిటిసి రాచకొండ వెంకాయమ్మ ఆదివారం టిడిపిని వీడి వైసిపిలో చేరారు. మంగళగిరి నగరంలోని ఆర్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆమెకు కండువాను కప్పి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి ఆహ్వానించారు. అదే గ్రామంలోని మరో 50 కుటుంబాల వారు టిడిపి నుండి వైసిపిలో చేరినట్లు నాయకులు తెలిపారు. చిరంజీవి గెలుపుకు తన వంతు కృషి చేస్తానని వెంకాయ్యమ్మ చెప్పారు. చేరిన వారిలో ఆర్.చిరంజీవి, దేవరాజు, పద్మావతి, శ్రావణి, పూజిత, జి.వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు, సురేష్, హేమంత్ ఉన్నారు. కార్యక్రమంలో వైసిపి పట్టణ అధ్యక్షులు ఎం.మల్లేశ్వరరావు, నాయకులు ఇ.ఆదాం, జి.శ్రీను, సునీల్ పాల్గొన్నారు.

చంద్రబాబు ఎదుట బల ప్రదర్శనకు టిడిపి, జనసేన సిద్ధం

- తెనాలి అసెంబ్లీ టికెట్‌పై ఇరు పార్టీల మధ్య హోరాహోరీ
- ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సమాయత్తమవుతున్న నేతలు

ప్రజాశక్తి-తెనాలి

నాయకులు, కార్యకర్తలతో ఆలపాటి సమావేశం.. జనసేన సమావేశంలో మాట్లాడుతున్న మనోహర్..

టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు రాక సందర్భంగా ఆపార్టీ నేతల్లో సందడి నెలకొంది. రెట్టింపు ఉత్సాహంతో నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. భారీ జనసమీకరణే లక్ష్యంగా ఇప్పటికే మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శనివారం రాత్రే నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించగా, తాజాగా జనసేన నాయకులు నాదెండ్ల మనోహర్ కూడా ఆదివారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి చంద్రబాబు పర్యటన జయప్రదం చేయాలంటూ జనసైనికులకు దిశానిర్దేశం చేశారు. దీనికి తోడు టిడిపి ద్వితీయ శ్రేణి నాయకులు ఆదివారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి, ఆలపాటికి మద్దతుగా జనసమీకరణకు సన్నాహాలు చేస్తున్నారు.

టిడిపి, జనసేన పొత్తులో భాగంగా తెనాలి సీటుపై టిడిపి నుంచి ఆలపాటి రాజేంద్రప్రసాద్, జనసేన నుంచి నాదెండ్ల మనోహర్ నువ్వా, నేనా అన్నట్లుగా పోటీ పడుతున్న సంగతి తెలిసిందే. ఇటీవలి కాలంలో జనసేన నాయకులు మనోహర్‌కు తెనాలి టిక్కెట్ కేటాయించారని హడావుడి చేయటం, అదే సమయంలో ఆలపాటికే టిక్కెట్ ఇవ్వాలంటూ టిడిపి నేతలు సమావేశం నిర్వహించటం తెలిసిందే. అదే సమయంలో ఆలపాటి కూడా అత్యవసరంగా గుంటూరులో క్యాడర్‌తో సమావేశమైన సంగతి తెలిసిందే. పైగా నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహిస్తూ ప్రతి గ్రామాన్ని సందర్శిస్తున్నారు. జనసేన, టిడిపి నాయకులు ఎవరికి వారు కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళుతుండటంతో తెనాలి సీటు ఎవరికి కేటాయిస్తారన్నది మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతోంది. తెనాలిలో ఇంత జరుగుతున్నా ఇప్పటికీ తెనాలి టిక్కెట్ కేటాయింపుపై ఇరు పార్టీల అధిష్టానం నుంచి స్పష్టత లేకపోవటం ఆపార్టీల క్యాడర్‌ను గందరగోళంలోకి నెడుతోంది. ఈ నేపథ్యంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వడ్లమూడి క్వారీ ప్రాంతంలో పొన్నూరు నియోజకవర్గం ఏర్పాటు చేసిన 'రా కదలిరా' కార్యక్రమానికి వస్తున సమయంలో టిడిపి, జనసేన నాయకుల్లో మరింత హీటు పెంచింది. ఇదే సమయంలో ఎవరి సత్తా వారు చాటాలన్న తీరులో ఆలపాటి, నాదెండ్ల చంద్రబాబు సభ జయప్రదం చేయాలంటూ ఎవరికి వారు పిలుపునిచ్చారు. దీంతో ఇరు పార్టీల క్యాడర్ బలప్రదర్శను సిద్ధమౌతున్న వాతావరణం కనిపిస్తోంది. ఎలాగైనా ఆలపాటికే టిక్కెట్ దక్కాలన్న నినాదంతో సభలో జోష్ సృష్టించే పనిలో టిడిపి నాయకులు హల్‌చల్ చేస్తున్నారు. మరి జనసేన కూడా తగ్గేదే లే అంటూ దూకుడు పెంచుతున్నారు. ఏది ఏమైనా ఇరుపార్టీల కార్యకర్తలు పోటాపోటీగా బలనిరూపణకు సిద్ధమౌతున్న నేపథ్యంలో పరిస్థితులు ఎటు దారితీస్తాయోనన్న ఆందోళన సర్వత్రా వ్యక్తమౌతోంది.

ఎన్నికల హామీలన్నీ నెరవేర్చాం

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖమంత్రి విడదల రజిని

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఎన్నికలల్లో ఇచ్చిన హామీలన్నీ వైసిపి ప్రభుత్వం నెరవేర్చిందని మంత్రి విడదల రజిని అన్నారు. గుంటూరులోని 44వ డివిజన్ అమరావతి రోడ్డు సత్రం సెంటర్ నుంచి ఆదివారం ఆమె పర్యటించారు. మంత్రి రజిని మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి.. ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించడం అనే అంశానికి సమాధానం అన్నట్లుగా తమ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. గత ఎన్నికల కల్లా వచ్చే ఎన్నికల్లో అధికసీట్లు, ఓట్లుసాధిస్తామన్నారు. జగన్ పాదయాత్రలో వచ్చిన అంశాల వారీగా ఎన్నికల మానిఫెస్టో రూపకల్పన చేశామన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం లాంటి కీలక రంగాలకు పెద్దపీట వేయటం ద్వారా సామాన్యులకు ఎక్కువగా మేలు జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లిష్ మీడియం చదువులతో చరిత్ర సృష్టించామని తెలిపారు. నాడు నేడులో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, కార్పొరేట్ వంగల హేమలత పాల్గొన్నారు.

జగన్‌పై షర్మిల విమర్శలు తగదు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఇష్టానుసారం మాట్లాడుతున్నారని వైసిపి నాయకులు బోరుగడ్డ అనిల్ పేర్కొన్నారు. గుంటూరులోని తన నివాసంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో పార్టీ పెట్టి హోల్‌సేల్‌గా కాంగ్రెస్‌కు అమ్ముకున్న షర్మిల సిఎం జగన్‌ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. వైఎస్సార్‌ను చంపిన కాంగ్రెస్ పార్టితో చేరి జగన్ మోహన్ రెడ్డి గురించి మాట్లాడితే సహించేది లేదన్నారు. వైఎస్ కుటుంబాన్ని ఇబ్బంది పెట్టిన కాంగ్రెస్‌లో చేరి తన విలువను షర్మిల కోల్పోయారన్నారు. షర్మిల రాజకీయం చేసేది కేవలం డబ్బు కోసమేనని ఆరోపించారు. షర్మిల భర్త అనిల్‌కుమార్ రాష్ట్రంలో ఎఈఎల్‌సి ఆస్తులను కాజేయాలని చూశారని ఇందుకు జగన్ సహకరించకపోవడం వల్ల కక్షపెంచుకున్నారని ఆరోపించారు. జగన్‌పై విమర్శలు చేస్తే షర్మిల సభల్లో తగిన బుద్ధి చెబుతామన్నారు.

ప్రిన్సిపాల్స్ పోస్టులు సీనియార్టీ ప్రకారం భర్తీ చేయాలి

ప్రజాశక్తి-గుంటూరు : ఆంధ్రా క్రైస్తవ కళాశాలలోని జెడీ శీలం సమావేశ మందిరంలో ఆదివారం ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సమావేశం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఉన్నం రవికుమార్ అధ్యక్షతన నిర్వహించారు. అధ్యాపకుల సమస్యలపై సమావేశంలో పలు నిర్ణయాలు చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లోని ప్రిన్సిపాల్ పోస్టులను ఇంటిగ్రేటెడ్ సీనియారిటీ ప్రకారం, ప్రస్తుతం అమలులో ఉన్న సర్వీసు రూల్స్ ప్రకారం జూనియర్ లెక్చరర్లకు పదోన్నతి కల్పించాలని, రాష్ట్రంలోని డిప్యూటీ డివిఇఒ పోస్టులను కూడా ఇంటిగ్రేటెడ్ సీనియార్టీ ప్రకారం, ప్రస్తుత సర్వీసు రూల్స్ అనుసరించి జూనియర్ లెక్చరర్లకు పదోన్నతులు ఇచ్చి పూరించాలన్నారు. ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోని 75 శాతం అధ్యాపక పోస్టులను ఎప్పటి మాదిరిగా జూనియర్ లెక్చరర్లలో నెట్, స్లెట్, పిహెచ్‌డి కలిగిన వారితో పదోన్నతులు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలోని 26 జిల్లాలకు డివిఇఒ/డిఐఇఒ పోస్టులను రెగ్యులర్ ప్రిన్సిపాళ్లలో సీనియారిటీ ప్రాతిపదికన పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని, రాష్ట్రంలోని 4 జోన్లకు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు పదోన్నతుల ద్వారా రెగ్యులర్ వారిని నియమించే విధంగా చూడాలన్నారు. సమావేశంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి.రవికుమార్, ఉపాధ్యక్షులు బి.లక్ష్మణరావు ప్రసంగించారు.

మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 విజేత వల్లభనేని వెంకట్రావు యూత్

ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (భోగి ఎస్టేట్స్)లో జరుగుతున్న మంగళగిరి ప్రీమియర్ లీగ్-2 పోటీల్లో తాడేపల్లికి చెందిన వల్లభనేని వెంకట్రావు యూత్ జట్టు విజేతగా నిలిచింది. ఆదివారం ఉదయం జరిగిన మ్యాచ్‌లో డీజే 2023 జట్టు 54 పరుగులతో విజయం సాధించి మూడవ స్థానంలో నిలిచింది. మధ్యాహ్నం వల్లభనేని వెంకట్రావు యూత్ - అన్‌స్టాపబుల్ మధ్య ఉత్కంఠ బరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వల్లభనేని వెంకట్రావు యూత్ జట్టు గెలుపొందింది. నియోజకవర్గ స్థాయిలో 20 రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో 1500 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఫైనల్ మ్యాచ్ 15 ఓవర్లకు నిర్వహించగా తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ చేసిన వల్లభనేని వెంకట్రావు యూత్ 10 వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన అన్‌స్టాపబుల్ క్రికెటర్స్ జట్టు 8 వికెట్లు కోల్పోయి 83 పరుగులు చేసింది.

విజేతగా నిలిచిన వల్లభనేని వెంకట్రావు యూత్ జట్టుకు తెలుగు మహిళ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, మాలపాటి పుల్లయ్య చౌదరి సహకారంతో రూ.2 లక్షలు నగదు బహుమతిని అందించారు. ద్వితీయ స్థానంలో నిలిచిన అన్‌స్టాపబుల్ క్రికెటర్స్ జట్టుకు సీనియర్ నాయకులు ఇట్టా పెంచలయ్య సహకారంతో రూ.లక్ష, తృతీయ స్థానంలో నిలిచిన డీజే 2023 జట్టుకు టిడిపి యర్రబాలెం గ్రామ కమిటీ సహకారంతో రూ.50 వేల నగదు బహుమతులు అందించారు. అన్ని మ్యాచ్‌లలో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారులకు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.రెండు వేల నగదు బహుమతి, ట్రోఫీ, క్రీడాకారులందరికీ ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, పోలిట్‌బ్యూరో సభ్యులు వంగలపూడి అనిత, రేపల్లె ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు, పి.గన్నవరం నియోజకవర్గ టూమెన్ కమిటీ కన్వీనర్ గంటి హరీష్ మధూర్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ మైనార్టీ నాయకులు యం.ఎస్ బేగ్, మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాస్, టిడిపి, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి - ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి – మాచర్ల

మండలంలోని భైరవును పాడు వద్ద ఆదివారం రాత్రి ఏడు గంటల సమయంలో జరిగిన వేరువేరు ప్రమాదాల్లో ఒకరు మృతి చెందగా ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. మాచర్లకు చెందిన కలివెల మణి, మల్లేష్‌లు ద్విచక్ర వాహనంపై నాగార్జునసాగర్ వెళ్లి వస్తుండగా భైరవునుపాడు సమీపంలో గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో మల్లేష్(25) మృతి చెందాడు. మణికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణంలోని రెండు ప్రైవేటు వైద్యశాలలో వీళ్లిద్దరూ పనిచేస్తున్నారు. డాక్టర్ కారు డ్రైవర్ గా మల్లేష్ పని చేస్తున్నట్లు తెలిసింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మరో ప్రమాదంలో మాచర్ల పట్టణానికి చెందిన వేల్పుల దావీదు భైరవనుపాడవద్ద నుండి మాచర్ల వస్తుండగా ద్విచక్ర వాహనం తగిలి తీవ్ర గాయాలయ్యాయి. నాగార్జునసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. తీవ్ర గాయాల పాలైన మణిని, దావీదును మెరుగైన చికిత్స కోసం నరసరావుపేట తరలించారు.

దుర్గారావు మృతికి పోలీసులు సమాధానం చెప్పాలి

టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వెల్దుర్తి మండలం బంగారు పెంట తండాకు చెందిన టిడిపి కార్యకర్త దుర్గారావు పోలీసులు వేధింపులు తాళలేక ఆత్మహత్య పాల్పడడం బాధాకరమని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జివి ఆంజనేయులు అన్నారు. ఆదివారం టిడిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెల్దుర్తి పోలీసుల వేధింపులను టిడిపి తీవ్రంగా ఖండిస్తున్నామని, దుర్గారావు మృతిపై పోలీసులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టిడిపి పిలుపునిచ్చిన కార్యక్రమాలలో పనిచేస్తున్న దుర్గారావును అధికార వైసిపి టార్గెట్ చేసి పోలీసులను అడ్డం పెట్టుకొని అక్రమ మద్యం కేసు బనాయించారని అన్నారు. బాధితుడు హైకోర్టు ద్వారా ముందస్తు బెయిల్ పొందాడని చెప్పారు. టిడిపిని వదిలి వైసీపీలో చేరాలని కొన్ని నెలలుగా వెల్దుర్తి ఎస్సై ద్వారా వైసిపి నాయకులు దుర్గారావును ఒత్తిడికి గురిచేశారన్నారు. ఇందుకు దుర్గారావు నిరాకరించడంతో అతనిపై కక్ష కట్టి, మద్యం కేసు బనాయించి వేధించారని అన్నారు. రక్షణ ఇవ్వాల్సిన పోలీసులే ప్రాణాలు పోయే పరిస్థితుల్లోకి రాష్ట్రాన్ని తీసుకువెళ్లారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దుర్గారావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ర్యాలీలో టిడిపి నాయకులు వడియరాజులు

వడియ రాజ్ చైతన్య సదస్సు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట నియోజకవర్గానికి బిసి లకు వచ్చిన అవకాశాన్ని టిడిపి నేతలతో పాటు ప్రతి బిసి టిడిపి గెలుపునకు పని చేయాలని ,ప్రాణం ఉన్నత వరకు నరసరావుపేట నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానని నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అర వింద బాబు అన్నారు. ఆదివారం నరసరావుపేట పట్టణంలో పల్నాడు జిల్లా టిడిపి వడియరాజుల సాధికార సమితి ఆధ్వర్యంలో వడియ రాజ్ చైతన్య సదస్సు నిర్వహించారు.ఈ చైతన్య సదస్సుకు పల్నాడు జిల్లా వ్యాప్తంగా ఉన్న వడియ రాజులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా పల్నాడు రోడ్డులోని ఎస్.ఎస్.ఎన్ కళాశాల నుండి ఎస్.ఆర్.కెటి కాలనీ లోని బత్తిని గార్డెన్స్ వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీని పోలీసులను అడ్డగించి ర్యాలీకి అనుమతి లేదన్నారు. అరవిందబాబు మాట్లాడుతూ బీసీ కులాలన్నీ కుల పరంగా విడిపోకుండా ఐక్యంగా హక్కులు సాధించుకోవాలన్నారు. టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు మాట్లాడుతూ బిసి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధులు లేని కార్పొరేషన్ తో బిసి ఆర్థిక ఎదుగుదలను అణిచివేశారని మండిపడ్డారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు,మాచర్ల నియోజకవర్గ ఇన్-ఛార్జ్ జూలకంటి బ్రహ్మ రెడ్డి,బీసీ ఫెడరేషన్ చైర్మన్, వీరంకి గురుమూర్తి, వడ్డెర సాధికార సమితి కన్వీనర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి ప్రచారంపై వైసిపి రాళ్ల దాడి

తొండపిలో 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' జరుగుతుండగా ఘటన

ప్రజాశక్తి-ముప్పాళ్ల

మండలంలోని తొండపి గ్రామంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై వైసీపీ కార్యకర్తలు రాళ్ళ దాడి చేశారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం తొండపిలో టిడిపి ఆధ్వర్యంలో జరుగుతున్న 'బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ' కార్యక్రమంలో సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీ నారాయణ పాల్గొన్నారు. కార్యక్రమం జరుగుతున్న క్రమంలో గ్రామంలోని ముస్లిం కాలనీలోకి వెళ్లగానే విద్యుత్ నిలిపివేసి వైసిపి కార్యకర్తలు రాళ్ళ దాడి చేశారు. పోలీసులు కొడుతున్నా డాబాలపై నుండి రాళ్లు వేశారు. ఐదు నిముషాలు ఈ దాడి జరిగింది. కన్నాను వెనక్కు పంపి వేరే మార్గంలో మళ్లీ వేదిక వద్దకు తీసుకు వచ్చారు. పోలీసులు అదుపు చేసే ప్రయత్నం విఫల మైంది.ఈ దాడిలో కన్నా లక్ష్మీ నారాయణకు తృటిలో ప్రమాదం తప్పింది. కన్నా పిఆర్వో స్వామి, పిఎ శ్రీధర్, పలు వురు టిడిపి కార్యకర్తలకు గాయాలయ్యాయి. గ్రామంలో ఉద్రిక్త పరి స్థితులు నెల కొన్నాయి. పోలీసులు భారీగా మోహరించి పరి స్థితిని అదుపులోకి తీసుకు వచ్చారు. తొండపి కి చేరు కున్న సత్తెనపల్లి డిఎస్పీబి ఆదినారాయణ బందో బస్తు ఏర్పాటు చేశారు. వైసిపి వారిని టిడిపిలోకి చేర్చే కార్యక్రమం వల్లే ఈ దాడి జరిగింది.

గాయపడిన కన్నా లక్ష్మీనారాయణ పిఆర్ఓ స్వామి

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి – విజయపురిసౌత్

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

జర్నలిస్టు సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. మాచర్ల నియోజకవర్గం ఏపీడబ్ల్యూజే నూతన కమిటీ ప్రమాణ స్వీకారం కార్యక్రమం మాచర్ల పట్టణంలోని వివిఎన్ గార్డెన్లో ఆదివారం జరిగింది. నూతన అధ్యక్షుడిగా కొత్తమాసు శ్రీరామ్మూర్తి, కార్యదర్శిగా షేక్ కరిముల్లా, కోశాధికారిగా బూతుకూరి రామచంద్రారెడ్డి మరియు కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డి పాల్గొని నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. మరో ముఖ్యఅతిథిగా మాచర్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరై జర్నలిస్టులను ఉద్దేశించి మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు ఐవి సుబ్బారావు, చందు జనార్ధన్, దాసరి భువన్, విద్యాధరణి మురళి, గాడిపర్తి శ్రీనివాసరావు, బాల బోయిన పాపారావు, మాగులూరి రాంబాబు, పటాన్ జాన్ ఖాన్ ఆది విష్ణు యాదవ్ తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

కేన్సర్‌తో జీవితాలు అతలాకుతలం

ప్రజాశక్తి-గుంటూరు

మాట్లాడుతున్న డాక్టర్ రావెళ్ల నీరెన్

మన ఆరోగ్యం మన అలవాట్లు, మనం తీసుకునే ఆహారం బట్టి ఉంటుందని, మన దుర్వ్యసనాలు, మన ఆహారపు అలవాట్లు క్యాన్సర్ వ్యాధికి దారి తీస్తుందని జనరల్ ఫిజియన్ డాక్టర్ రావెళ్ళ నీరెన్ అన్నారు. అరండల్‌పేటలోనిలోని అవగాహన కార్యాలయంలో ఆదివారం జరిగిన ఆరోగ్య సభకు టి.వి.సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా, డాక్టర్ రావెళ్ల నీరేన్ మాట్లాడుతూ ప్రస్తుతం ఎక్కువ మంది క్యాన్సర్ వ్యాధి బారినపడుతున్నారని, చెడు అలవాట్లతో సంబంధం లేకుండా ఈ జబ్బుకు గురవుతున్నారన్నారు.అయితే దుర్వ్యసనాలు ఉన్నవారు ఈ వ్యాధికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు.ధూమపానం, గుట్కా, సిగరెట్, తంబాకు లాంటి పొగాకు ఉత్పత్తుల మూలంగా ఈ క్యాన్సర్ వ్యాధి ఎక్కువగా వస్తుందని.కావున వాటికి దూరంగా ఉండాలన్నారు. తర్వాత మధుమేహం గురించి మాట్లాడుతూ మధుమేహం అదుపులో ఉంచుకోవాలని లేకుంటే శరీరంలో వివిధ అవయవాలు దెబ్బతింటాయని అన్నారు. షుగర్ లెవల్స్ ఎప్పుడూ నియంత్రణలో ఉంచుకోవటానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట ఆలస్యంగా తిని వెంటనే నిద్రించేవారికి షుగర్ సమస్య రావడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నాయని అన్నారు. రోజూ వ్యాయామం చేస్తూ, మంచి పోషకవిలువలు ఉన్న పండ్లు, ఆకుకూరలు, తాజా కూరగాయలు, తణధాన్యాలు వంటివి తీసుకునే ఆహారంలో చేర్చుకుని, మానసిక వత్తిడి లేకుండా చూసుకోవడం మంచిదని సూచించారు. కార్యక్రమంలో సమావేశంలో జెకెసి కాలేజి విశ్రాంత అధ్యాపకులు ఆర్.రామచంద్రరావు, సంగం డెయిరీ మాజీ చైర్మన్ కిలారి రాజన్‌బాబు, సంస్థ సీనియర్ సభ్యులు కృష్ణాజిరావు పాల్గొన్నారు.

పేదలకు స్వచ్ఛంద సంస్థల అండ అవసరం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

స్థానిక స్వర్ణభారతీ నగర్‌లో నిత్య వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో సాంఘీక సేవా కార్యక్రమాల్లో భాగంగా హెల్పింగ్ హాండ్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం ఆదివారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కుట్టుమిషను శిక్షణా కేంద్రాన్ని ఆయన సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఏసురత్నం మాట్లాడుతూ సమాజంలో అత్యంత అట్టడుగున్న ఉన్న ప్రజలకు తగిన చేయూతను అందించేందుకు స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు రావాలని అన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు కూడా తగిన సాయం అందించాలన్నారు. 41 వ వార్డు కార్పొరేటర్ పద్మజ తదితరులుపాల్గొన్నారు.

పేపర్ బాయ్‌పై దాడి

ప్రజాశక్తి-తాడికొండ

ఓ వార్తా పత్రికా ఆలస్యంగా అందించాడని పేపర్ బాయ్ పై వైసీపి నాయకుడి దాడి చేసిన ఘటన ఆదివారం తాడికొండలో చోటు చేసు కుంది.స్థానికుల వివరాల ప్రకారం తాడికొండకి చెందిన తాడిబోయిన సుభాష్ గత రెండేళ్లుగా పేపర్ వేస్తున్నాడు. రోజు మాదిరిగానే సుభాష్ ఆదివారం గ్రామంలోని వైసీపి నాయకుడుకి చెందిన వాటర్ ప్లాంట్ వద్ద పేపర్ వేసేందుకు వెళ్లాడు. సుభాష్ వార్త పత్రిక ఇచ్చేందుకు వెళ్లగా ఆలస్యమైందని ఆ నాయకుడు వాగ్వాదానికి దిగాడు. ప్రతిరోజు తన ఒక్కడికే పేపర్ లేటుగా వేస్తున్నావంటూ దురుసుగా మాట్లాడాడు. పేపర్ రావడం ఆలస్యమైందని అందుకే ఇలా జరిగిందని సుభాష్ చెప్పాడు. ఆ నాయకుడు అతడిని దుర్భాషలాడుతూ దాడి చేశాడు. సుభాష్ తలకు, కంటికి గాయాలయ్యాయి. వైసిపి నాయకుడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

ముగ్గురు జూదరుల అరెస్టు

ప్రజాశక్తి-మంగళగిరి

పట్టణ పరిధిలో ఆల్ఫా హోటల్ ఎదురుగా పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను పట్టణ పోలీసులు ఆదివారం అరెస్టు చేశారు. సమాచారం మేరకు సీఐ శ్రీను వాసరావు ఆదేశాల నేపథ్యంలో ఎస్సై మహేంద్ర సిబ్బందితో కలిసి ఆకస్మికంగా పేకాట స్థావరంపై దాడులు నిర్వహించారు. వారి వద్ద నుండి రూ.17,300 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు.ఏఎస్సై సలావుద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.

మస్తాన్ దర్గా ఉరుసు ఉత్సవాలు ప్రారంభం

పాల్గొన్న ఎంపి అయోధ్యరామిరెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నల్ల మస్తానయ్య దర్గాకు ఎంతో ప్రసిద్ధి చెందిందని రాజ్యసభ సభ్యులు ఆళ్ళ అయోధ్యరామిరెడ్డి పేర్కొన్నారు . ఆదివారం రాత్రి ప్రసిద్ధ హజరత్ సయ్యద్ కాలే మస్తాన్ బాబావారి దర్గా అనుపంశిక ధర్మకర్త రావి రాంమ్మోహనరావు ఆధ్వర్యంలో ఉరుసు ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. యాత్రికులకు అన్నదాన కార్యక్రమాన్ని అయోధ్య రామిరెడ్డి ప్రారంభించారు. అయోధ్యరామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏటా గుంటూరు మస్తానయ్య ఉరుసు మహోత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని ప్రజల మనోభావాలకు అనుగుణంగా ఏర్పాట్లు భారీగా జరిగాయన్నారు. కుల మత భేదాలకు అతీతంగా పెద్దసంఖ్యలో ప్రజలు హాజరు కావడం ముదావాహం అన్నారు. రావి రామ్మోణరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉత్సవాల సందర్భంగా భారీ ఊరేగింపు జరిగింది.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నాయకులు

'కామోత్సవ దహనం' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

స్థానిక గాంధీ స్మారక సమితి,అశ్లీలతా ప్రతిఘటన వేదిక సంయుక్తంగా ప్రచురించిన కామోత్సవ దహనం పుస్తకాన్ని స్థానిక ప్రముఖ న్యాయవాది సిహెచ్ఎల్ ప్రతాప్ మరియు డాక్టర్ చేకూరి గౌతమి ఆవిష్కరించారు. ఆదివారం స్థానిక జిల్లా గ్రంథాలయ సంస్థ శాఖా గ్రంథాలయంలో జరిగిన ఈ సభకు ఆ పుస్తక ఎడిటర్ ఈదర గోపీచంద్ అధ్యక్షత వహించారు. బహు గ్రంథ రచయిత, అశ్లీల ప్రతిఘటన ఉద్యమ వ్యవస్థాపకులలో ఒకరు అయిన సయ్యద్ నశీర్ అహ్మద్ పుస్తకాన్ని పరిచయం చేస్తూ కీలక ఉపన్యాసం చేశారు. 1986లో నరసరావుపేటలో ప్రారంభమైన అశ్లీల ధోరణుల వ్యతిరేక ఉద్యమం 1987 నాటికి పరాకాష్టకు చేరి, శేషేంద్ర శర్మ ఆంధ్రజ్యోతి వీక్లీలో రచించిన అశ్లీల సీరియల్ నవల కామోత్సవ్ పై స్థానిక ప్రముఖ న్యాయవాది సిపిఐ నాయకులు సిహెచ్ ఎల్ కాంతారావు స్థానిక కోర్టులో కేసు వేసి, ఆపించివేసి, సంచలనం సృష్టించారని గుర్తుచేశారు. తద్వారా ఉద్యమం రాష్ట్ర స్థాయికి ఎదిగిందని 16 సంఘాలు ఐక్యమై రాష్ట్ర స్థాయి ఉద్యమాన్ని చేపట్టాయన్నారు. ఇలా గత 36 సంవత్సరాలుగా జరిగిన నైతిక ఉద్యమాల చరిత్రలను తీసుకురావడం అభినందనీయమని, వీటిని చదివి నేటి యువతరం స్ఫూర్తి పొంది నెట్టు సెల్లు సోషల్ మీడియాలలో హెచ్చరిల్లుతున్న అశ్లీలతపై పోరాడాలని పిలుపు నిచ్చారు. గ్రంథాలయ అధికారి ఎడ్లపల్లి రాధా, శ్రీనాథ సాహితీ పరిషత్ నేత స్వర్ణ చినరామిరెడ్డి, పల్నాడు జిల్లా గ్రంథాలయ సంఘం ఉపాధ్యక్షులు పి.రామాంజనేయరెడ్డి, భారత్ బచావో నేత కోట నాయక్ చలమారెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి పెదకూరపాడు

నియోజకవర్గంలో అభివృద్ధికి మారుపేరుగా వైసీపీ ప్రభుత్వం ఉందని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. ఆదివారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేశారు. మండలంలోని గారపాడు గ్రామంలో 20 లక్షల రూపాయలు నిర్మించిన చెక్ డ్యామును ,10 లక్షల రూపాయలతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. పెదకూరపాడులో 21,80,000 నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. జలాల్పురం గ్రామంలో 35 లక్షల రూపాయలు నిర్మించిన గ్రామ సచివాలయం, 21,80,000 నిర్మించిన రైతు భరోసా కేంద్రాన్ని, 17 లక్షల 50000 నిర్మించిన విలేజ్ క్లినిక్ ను ఆయన మండల నాయకులతో కలిసి ప్రారంభించారు. బలుసుపాడు లో 25 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయం, 21,80,000 నిర్మించిన రైతు భరోసా కేంద్రం, 17 లక్షల 50 వేల నిర్మించిన విలేజ్ క్లినిక్ ను ,5 లక్షలతో నిర్మించిన ఎస్సీ కమిటీ హాల్ ను గ్రామానికి అంకితం చేశారు.

రహదారికి మరమ్మతులు

ప్రజాశక్తి-నాదెండ్ల

మండలంలోని నాదెండ్ల,సాతులూరు,ఎండుగుంపాలెం, నాదెండ్ల గ్రామాల మధ్య పెద్ద గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టారు. కొన్నేళ్ల తర్వాత గుంతల పూడ్చే కార్యక్రమం చేపట్టారు. అయితే చిన్న గుంతలను పూడ్చకపోవడంపై విమర్శలు వినవస్తున్నాయి.

భారంగా.. వివాహాల రిజిస్ట్రేషన్ ఫీజు

- స్లాట్ బుకింగ్ రూ.200 నుంచి రూ500కు పెంపు
- రిజిస్ట్రార్ నేరుగా వివాహం రిజిస్ట్రేషన్ చేసే ఫీజు రూ.5,000
- వివాహ ధ్రువీకరణ పత్రంతో పలు పథకాలకు లింక్
- పెరిగిన ఫీజులతో పేదలపై ఆర్థికభారం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

వివాహాల రిజిస్ట్రేషన్ ఫీజులను ప్రభుత్వం భారీగా పెంచేసింది. దీంతో, తమ వివాహాలను రిజిస్ట్రేషన్ చేయించుకుందా మనుకున్నవారు బెంబేలెత్తిపోతున్నారు. పెరిగిన ఫీజులు పేదలు, నిరుపేదలకు మరింత భారంగా మారాయి. వివాహ రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే ప్రభుత్వ పరంగా అందాల్సిన పథకాలు వారికి అందట్లేదు. షాదీ ముబారక్, పెండ్లి కానుకలు,క్రొత్త రేషన్ కార్డులు మంజూరు కాకపోవడం, ఇంటి పేర్లు మార్చుకునే అవకాశం ఇవ్వకపోవడం,విదేశాలకు వెళ్లే అవకాశాలు దక్కక పోవటం,వారికి పుట్టిన పిల్లలకు ఆధార్ కార్డులు పొందే అవకాశం లేకపోవడం,పేదలకుఇళ్ల స్థలాలు, ప్రభుత్వ పథకాలకు లింకు పెట్టి ఆర్థిక ఇబ్బందులకు గురిచేస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ఇంకా పలు ప్రభుత్వ పథకాలు పొందే అవకాశాన్ని కోల్పోతున్నామంటున్నారు. 2023 డిసెంబర్ ఒకటి నుంచి ప్రభుత్వం ఈ విధానాన్ని అమలు చేయడంపై విమర్శలు గుప్పిస్తున్నారు.

చిలకలూరిపేటలో 11 కళ్యాణ మండపాలలో గత ఏడాది డిసెంబర్ నుండి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకు సుమారు 70 వివాహాలు జరిగాయి. పేదలు, నిరుపేదలు ఇళ్లల్లో సుమారు 50 నుంచి 70 మందికి పెళ్లిళ్లు జరిగినట్లు సమాచారం. వీరిలో ఏ ఒక్కరు వివాహ రిజిస్ట్రేషన్ చేయించుకోలేదు. గతంలో రిజిస్ట్రేషన్ దంఖాస్తుతో పాటు రూ.200 చలానా తీసుకునేవారు. ప్రస్తుతం ఆ మొత్తం రూ. 500 కు పెరిగింది. రూ.500 చలానాతో పాటు వధూవరులు అందించే ధ్రువీకరణ పత్రాలు పరిశీలన, రికార్డు పరిశీలన కోసం గతంలో రూ.10 చెల్లించేవారు. ఆ ఫీజు ఇప్పుడు రూ.100కు పెరిగింది. ప్రతి సంవత్సరం వివాహ ధ్రువీకరణ పత్రం రెన్యువల్ కోసం రూ.10 చెల్లిస్తే సరిపోయేది. ఆ ఫీజుని కూడా రూ.100 పెంచారు. ఒకవేళ దేవాలయానికి రిజిస్టార్ నేరుగా వచ్చి ఏదైనా వివాహాన్ని రిజిస్ట్రేషన్ చేయాలంటే రూ.1100 ఫీజు కింద చెల్లించేవారు. ప్రస్తుతం ఆ ఫీజును రూ. 5,000కు పెంచారు. పాత ఫీజులు అమలులో ఉన్న సమయంలో ఆ ఫీజులు కాకుండా వివాహ రిజి స్ట్రేషన్ నిమిత్తం రెండు వేల రూపాయల వరకు మధ్య వర్తులు వసూలు చేసి సిబ్బందికి ఇచ్చే వారని, మొత్తం ఖర్చు రూ. 3,250. వరకు అయ్యేదనే ఆరోపణలు లేకపోలేదు.

పెరిగిన రిజిస్ట్రేషన్ ఫీజులు చెల్లించడంతో పాటు అనధికారికంగా మరో ఐదు వేల రూపాయలవరకు ముట్టజెప్పాల్సి వస్తోందనే ఆరోపణలు వినవస్తున్నాయి. గతంలో ఉన్న ఫీజులనే అమలు చేయాలని పేద, నిరుపేద కుటుంబాలకు చెందిన కొత్తగా వివాహాలు చేసుకున్నవారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

రాముడి పేరుతో మత రాజకీయాలు

ప్రజాశక్తి-అమరావతి

మత రాజకీయాలు ద్వారా మూడోసారి అధికారంలోకి బిజెపి రావాలనే ఉద్దేశ్యంతో రామాలయం పేరిట వ్యక్తిగత విశ్వాసాన్ని, రాజకీయాలతో ముడివేసే ప్రయత్నాలను ఆర్ఎస్ఎస్ చేస్తోందని పల్నాడు జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గంజి మాల రవిబాబు విమర్శించారు. ఈ నేపథ్యంలోనే అయోధ్యలో రామాలయం పేరుతో మత సామరస్యాన్ని దెబ్బతీసే విధంగా నరేంద్ర మోడీ ,అధికార వ్యవస్థను మత రాజకీయాలలో కలుషితం చేస్తున్నారన్నారు. ఆదివారం అమరావతిలో జరిగిన సిపిఎం సమావేశంలో రవిబాబు మాట్లాడుతూ లౌకికత్వాన్ని రాజ్యాంగంలో పొందుపరిస్తే రాజ్యాంగ విలువలను నరేంద్ర మోడీ నాశనం చేస్తున్నారని విమర్శించారు.

రాష్ట్రపతిని రామాలయ ప్రారం భోత్సవానికి ఆహ్వానించకపోవడం దుర్మార్గమన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్యను, రైతుల ఆత్మహత్య ల గురించి నరేంద్ర మోడీ పట్టించుకోవట్లేదని అన్నారు. మరోపక్క నిత్యావసరాల ధరలు పెరిగిపోతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్‌కి అన్యాయం చేసిన బిజెపితో రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు పొత్తుల కోసం వెంపర్లాడుతున్నాయని మండిపడ్డారు. విభజన హామీలు అమలు చేయనందున, కేంద్రం నుంచి నిధులు రానందున రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని

మాట్లాడుతున్న గంజి మాల రవిబాబు

అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రధాన రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై పోరాడకుండా వైసిపి అధికారాన్ని ఏ విధంగా నిలబెట్టుకోవాలని దశలవారీగా బిజెపికి మద్దతిస్తూ మనడం, రాష్ట్రానికి ద్రోహం చేసినట్టు కాదా అని ప్రశ్నించారు. అధికారంలోకి రావడానికి టిడిపి, జనసేనలు బిజెపితో చేతులు కలపడం రాజకీయ కపట నాటకానికి నిదర్శమని అన్నారు. లౌకిక తత్వం, సమగ్రత, రాజ్యాంగ పరిరక్షణ కోసం నికరంగా దేశ వ్యాప్తంగా బిజెపి వ్యతిరేక శక్తుల్ని కలుపుకొని సిపిఎం పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. ఏపీలో కూడా బిజెపి వ్యతిరేక శక్తులను కలుపుకొని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తుందని చెప్పారు. సమావేశంలో సిపిఎం పార్టీ కార్యదర్శి బి సూరిబాబు,సయ్యద్ మొహిద్దిన్ వలి,ఎం.సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వరరాజు, నాగుల్ మీరా, కృష్ణ పాల్గొన్నారు.

లింగారావుపాలెంలోని జెడ్పి పాఠశాలలో మోడల్‌పేపర్లతో విద్యార్థినులు

విద్యార్థినులకు ఎస్ఎస్సి మోడల్ పేపర్లు

ప్రజాశక్తి - యడ్లపాడు

లింగారావుపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థులకు ఆం ధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) ప్రచురించిన ఎస్ఎస్సి మోడల్ పేపర్లను ఆదివారం వైసిపి నాయకులు, జ్ఞానేశ్వర్ ఫౌండేషన్ చైర్మన్ షేక్ జాన్ సైదా ఉచితంగా పంపిణీ చేశారు. చిలకలూరిపేట నియోజకవర్గ పరిధి లోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు ఈ పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు.

విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు వినియోగించుకొని పరీ క్షలలో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.వి. రామిరెండ్డి, సర్పంచ్ షేక్ మహబూబ్ సుభాని, పేరెంట్స్ కమిటీ చైర్మన్ షేక్ మీరావలి, ఎంపిటిసి తోకల వీర రాఘవయ్య, నంబూరు శివరామ కృష్ణయ్య, యుటిఎఫ్ నాయకులు కె.శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు

విఆర్ఎల సమస్యలు పరిష్కరించండి

- తెలంగాణలో మాదిరి పే స్కేల్ వర్తింపజేయండి
- 31లోపు సమస్యలను పరిష్కరించకుంటే సమ్మె

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పొరుగు రాష్ట్రమైన తెలంగాణలో మాదిరి విఆర్ఎలకు పే స్కేల్ వర్తింప చేయాలని విఆర్ఎ సంఘం చిలకలూరిపేట నియోజకవర్గ అధ్యక్షులు టి. ఆనంద్ కుమార్ అన్నారు. స్థానిక పండరీపురంలో ని సిఐటియు కార్యాలయంలో ఆదివారం విఆర్ఎల సాధారణ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఖాళీగా ఉన్న విఆర్ఒ ఉద్యోగాలను విఆర్ఎల చేత భర్తీ చేయించాలని, రికవరీ చేసిన అమౌంట్ మొత్తాన్ని విఆర్ఎల ఖాతాకు వెంటనే జమ చేయాలని , నామినీలుగా పనిచేస్తున్న వారిని విఆర్ఎలుగా రెగ్యులరైజ్ చేయాలన్నారు. తక్కువ జీవితాలతో కాలం వెళ్లబుచ్చుతున్న తమను ప్రభుత్వ ఉన్నత ఉద్యోగుల మాదిరి గా ప్రభుత్వ పథకాలు లేకుండా చేయడం అన్యాయమన్నారు. ప్రతి విఆర్ఎకు వెంటనే ప్రభుత్వ పథకాలు అమలయ్యేలా చేయాలన్నారు. రీ సర్వేలో విఆర్ఎలను సొంత గ్రామాల్లో కాకుండా ఇతర రెవెన్యూ గ్రామాల్లో పని చేయుంచ కూడదని, గ్రామ రెవెన్యూ సంచాలకుల చేత అక్రమ డ్యూటీలను చేయించట అన్యాయమన్నారు. విఆర్ఎల నిబం ధనలకు వ్యతిరేకంగా ఎక్కడా వారితో డ్యూటీలను చేయించొద్దని అన్నారు. విఆర్ఎలు శ్రమదోపిడికీ గురువుతున్నారని అన్నారు. ఈ నెల 31వ తేదీలోపు తమ సమస్యలను పరిష్కరించక పోతే విఆర్ ఏలు సమ్మె



ప్రమాదకర క్రిమినల్ చట్ట నిబంధనలపై పోరాడాలి

16న దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు : ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్

ప్రజాశక్తి - మంగళగిరి

ప్రమాదకర క్రిమినల్ చట్ట నిబంధనలపై ఆటో డ్రైవర్లు సంఘటితంగా ఉండి పోరాటం చేయాలని ఆలిండియా రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజి పిలుపునిచ్చారు. ఆదివారం మంగళగిరి సిఐటియు కార్యాలయంలో ఆటో డ్రైవర్ యూనియన్ విస్తృత సమావేశం టి.శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. శివాజి మాట్లాడుతూ ప్రపంచంలో రోడ్డు నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా ఇండియాలో రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని అన్నారు. కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా రోడ్డు నిర్మాణాలు చేస్తున్నారని విమర్శించారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలు ఇంకా నా అంటూ ఇండియన్ పీనల్ కోడ్, ఎవిడెన్స్ యాక్ట్, క్రిమినల్ ప్రొసీజర్ స్థానంలో మూడు కొత్త చట్టాలను కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, ఈ చట్టాలు ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష, జరిమానా విధించవచ్చని వివరించారు. అయితే కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన చట్టం వల్ల ఐదు సంవత్సరాలకు దాకా జైలు శిక్ష, జరిమానా విధించబోతున్నానన్నారు. కొత్త చట్టంలోని సెక్షన్ 106 రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు ఎస్-ఎస్ చెంగయ్య మాట్లాడుతూ ఆటో కార్మికులు సంఘటనగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని, 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే నిరసన ప్రదర్శనలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో ఆటో యూనియన్ నాయకులు షేక్ కాజా, ఎం.వి సుబ్బారావు, సిహెచ్ సుదర్శన్‌రావు, పి.రమేష్ పాల్గొన్నారు.

జయదేవ్‌పై భారీ సైకత శిల్పం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఎంపి గల్లా జయదేవ్ రాజకీయ విరామాన్ని పురస్కరించుకుని ఇన్నర్ రింగ్ రోడ్డులోని శ్రీకన్వెక్షన్ సెంటర్ వద్ద ఆదివారం తెలుగుయువత ఆధ్వర్యంలో గల్లా జయదేవ్ భారీ సైకత శిల్పాన్ని ప్రదర్శించారు. జయదేవ్ గుంటూరు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతారని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ కొనియాడారు. పదేళ్లుగా గుంటూరు పార్లమెంట్ సభ్యులుగా జయదేవ్ గల్లా ప్రత్యేక హోదా,పోలవరం రాష్ట్ర హక్కుల కోసం పోరాడిన తీరు యువతకు స్ఫూర్తి దాయకమన్నారు. ప్రత్యేక హోదా, విభజన హామీల కోసం గళం విప్పిన చిత్రాలు, అమరావతి రాజధాని కోసం రైతుల పోరాటంలో ఎదురుకున్న విచారక సంఘటనలను గుంటూరు పార్లమెంట్ పరిధిలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రస్తావించారు. జయదేవ్‌తో పాటు శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, టిడిపి గుంటూరు జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, గుంటూరు పశ్చిమ ఇన్‌ఛార్జి కోవెలమూడి రవీంద్రలతో పాటు టిడిపి నాయకులు ఈ ప్రదర్శనను తిలకించారు.

విజయం సాధించిన వారితో కమిషనర్ తదితరులు

ఆడుదాం ఆంధ్ర విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-తాడేపల్లి

పెనుమాక జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన ఆడుదాం ఆంధ్ర పోటీల్లో విజేతలకు మంగళగిరి ఎంటిఎంసి కమిషనర్ వి.నిర్మల్‌కుమార్ బహుమతులు అందజేశారు. ఉదయం జరిగిన మహిళల బ్యాడ్మింటన్ పోటీల్లో మంగళగిరి అర్బన్ బి టీమ్ దుగ్గిరాల టీమ్‌పై విజయం సాధించింది. మధ్యాహ్నం జరిగిన ఫైనల్ పోటీల్లో అర్బన్ యూనిట్ బి టీమ్, అర్బన్ యూనిట్ ఎ టీమ్‌పై విజయం సాధించి మంగళగిరి నియోజకవర్గ విజేతలుగా నిలిచారు. విజేతలు కుంచనపల్లి సచివాలయం నుంచి ఈ పోటీల్లో పాల్గొన్నారు.

మతాన్ని రాజకీయాల కోసం ఉపయోగిస్తున్న బిజెపి : సిపిఎం

అర్హులకు ఇళ్ల పట్టాలు, స్థలాలు ఇవ్వాలని డిమాండ్

సమావేశంలో మాట్లాడుతున్న పాశం రామారావు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఆర్ఎస్ఎస్ ఎజెండాను తీసుకుని మతాన్ని రాజకీయాల్లోకి జొప్పించి బిజెపి ఉపయోగించుకుంటుందని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు విమర్శించారు. విభిన్న జాతులు, మతాలు గల భారతదేశంలో ఎవరికి నచ్చిన మతాన్ని వారు అవలంబిస్తారని, బలవంతంగా రుద్దకూడదని హితవు పలికారు. సిపిఎం పట్టణ కమిటీ విస్తృత సమావేశంలో ఆదివారం తాడేపల్లి మేకా అమరారెడ్డి భవన్‌లో వేముల దుర్గారావు అధ్యక్షతన జరిగింది. రామారావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటం ఏ పాత్రా లేని బిజెపి నేడు తామే దేశ భక్తులమని ఫోజు కొడుతోందని ఎద్దేవా చేశారు. స్వాతంత్ర్య అనంతరం ఏ ప్రధాని చేయని విధంగా పూజా కార్యక్రమాల్లో మోడీ పాల్గొనడం సరైనది కాదన్నారు. ఇది లౌకిక రాజ్యాంగ విధానానికి తూట్లు పొడవడమేనని చెప్పారు. ఇటీవల జరిగిన అంగన్‌వాడీలు, మున్సిపల్ కార్మికుల పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని కొనియాడారు. సమ్మె కాలానికి జీతంతో పాటు 11 డిమాండ్లు సాధించుకోవడం గొప్ప విషయమన్నారు. బిజెపి చేస్తున్న అన్ని ప్రజా వ్యతిరేక చట్టాలను రాష్ట్రంలోని అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి మద్దతు పలుకుతున్నాయని, బిజెపిని పలెత్తి మాట కూడా అనని వైసిపి, టిడిపి రాష్ట్రంలో ఏ మాత్రం బలంలేని వారికి పూర్తి మద్దతుగా నిలుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల సిఎం జగన్ బిజెపి సహకారం పొందుతున్నామని ప్రకటించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా ఎన్నికల నేపథ్యంలో ఒక పార్టీ నుండి మరో పార్టీలోకి మారే వారు పెరుగుతున్నారని, ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటూ సమస్యలను పరిష్కరించే వారినే ఆదరించాలని కోరారు. సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంగళగిరి నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇళ్లపట్టాలు, స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాల్లో ఉంటున్న వారికి పట్టాలు పంపిణీ చేయాలని సమావేశం తీర్మానించింది.

అభినందన సభలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ

అంగన్వాడీల పోరాట విజయం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కొల్లిపర

అంగన్వాడీల పోరాట విజయం స్ఫూర్తిదాయకమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.నేతాజీ అన్నారు. మండల కేంద్రమైన కొల్లిపరలోని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) మండల అధ్యక్షులు నిర్మల జ్యోతి అధ్యక్షతన అభినందన సభ ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన నేతాజి మాట్లాడుతూ పర్మినెంట్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు సాధించలేని విధంగా 12 డిమాండ్లలో 11 డిమాండ్లను అంగన్వాడీలు సాధించారని, 12వ కోరిక వేతనం పెంపు జూన్‌లో పెంచేటట్లు ప్రభుత్వం హామీ ఇచ్చిందన్నారు. సిఐటియు జిల్లా నాయకులు కె.బాబూప్రసాద్ మాట్లాడుతూ ఐక్యంగా, పట్టుదలతో పోరాడం వల్లే డిమాండ్లను సాధించుకోగలిగారని చెప్పారు. సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎవిఎన్ కుమారి, జిల్లా కార్యదర్శి పి.దీప్తిమనోజ, ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎం.శివసాంబిరెడ్డి, సిఐటియు నాయకులు హుస్సేన్‌వలి, కె.చంద్రశేఖర్, పి.పావని, అంగన్వాడీలు పాల్గొన్నారు.

అన్నాల్ అవిజిత్‌కు బిజెఆర్ కమిటి ఘనస్వాగతం

ప్రజాశక్తి-తెనాలి

భారత మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ మనుమడు, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ కుమారుడైన అన్నాల్ అవిజిత్ ఆదివారం తెనాలికి వచ్చారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన బాబూ జగ్జీవన్‌రామ్ (బిజెఆర్) కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. బాబూజీ చిత్రం షుటింగ్‌లో పాల్గొనేందుకు వచ్చిన అన్నాల్ అవిజిత్ తొలుత రైల్వే స్టేషన్ రోడ్డులోని ఓ హోటల్లో బసచేశారు. ఈ సందర్భంగా అక్కడకు బిజెఆర్ కమిటీతో పాటు పలువురు యువకులు చేరుకుని ఘన స్వాగతం పలికారు. మేళతాళాలతో సందడి చేశారు. హోటల్ నుంచి సుల్తానాబాద్‌లోని కల్యాణ మండపం వరకూ ఆయన్ను భారీ ర్యాలీతో తీసుకెళ్లారు. ఈ సందర్భంగా బిజెఆర్ కమిటీ తరపున నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను కమిటీ అధ్యక్షులు మేకల సురేష్ ఆయనకు వివరించారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ సలహామండలి మాజీ సభ్యులు ఆరుగొలను జాస్మిన్, నలుకుర్తి రమేష్ పాల్గొన్నారు. ఇదిలా ఉండగా అన్నాల్ అవిజిత్‌ను అంబేద్కర్ చారిటబుల్ ట్రస్ట్ (యాక్ట్) అధ్యక్షులు ఆళ్ళమూడి ప్రభాకరరావు, ట్రస్ట్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు.

'చివరి రెండున్నరేళ్లు సిఎంగా పవన్'

ప్రజాశక్తి - మంగళగిరి : తొలి రెండున్నర ఏళ్ళు చంద్రబాబు సిఎంగా ఉంటారని ఆ తరువాత మిగిలిన రెండున్నరేళ్లు పవన్ కల్యాణ్ సిఎం అవుతారని కాపు సంక్షేమ సేన ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షులు బండికల్లు శ్యామ్ ప్రసాద్ అన్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆదివారం కాపు సంక్షేమ సేన నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్యాంప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని 40 ఏళ్ల వెనక్కు జగన్‌మోహన్‌రెడ్డి తీసుకెళ్లారని, దీన్ని సరి చేయాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు మొదట సిఎంగా ఉండాలని, అనంతరం సిఎంగా పవన్ కల్యాణ్, డిప్యూటీ సిఎంగా లోకేష్ ఉండాలని అన్నారు.

వెంకటేశ్వర ఆయుర్వేద హాస్పిటల్‌లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక ఇన్నర్ రింగురోడ్డులోని భాష్యం రామసేతు క్యాంపస్ వద్ద ఉన్న కొట్టక్కల్ ఆయుర్వేద వైద్యశాల (కేరళ) అనుబంధ సంస్థ వెంకటేశ్వర ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో ఆదివారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ప్రారంభించిన నల్లపాడు సిఐ రాంబాబు, వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ చెలికాని సీతారామయ్య మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం ఎంతో పురాతనమైందని, దీనిని జాగ్రత్తగా వాడితే ఎలాంటి సైడ్ ఎఫెక్టులు ఉండవని చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధులకు మంచి ఫలితాలు ఇస్తాయన్నారు. హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో వందకిపైగా పడకలు గల గుంటూరులో నిర్మించినట్లు చెప్పారు. అన్ని రకాల దీర్ఘకాలిక వ్యాధులకూ తమ ఆసుపత్రిలో పంచకర్మ వైద్యం ద్వారా వ్యాధులు త్వరగా నయం అవుతాయన్నారు. కార్యక్రమంలో సుమారు 300 మంది రోగులకు పరీక్షలు నిర్వహించి, రూ.50 వేల విలువైన మందులు అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ ధనలక్ష్మి, డాక్టర్ సాయిగౌతమి, డాక్టర్ భానకశ్యన్, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ శ్రావణ్, డాక్టర్ చరిష్మ, మేనేజర్ మల్లీశ్వరి పాల్గొన్నారు.

నేడు వైసిపి బస్సుయాత్ర

ప్రజాశక్తి - చిలకలూరిపేట

వైసిపి ఆధ్వర్యంలో చిలకలూరిపేట పట్టణంలో సోమవారం నిర్వహించనున్న సామాజిక సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఆదివారం కోరా రు. పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న పార్టీ కార్యాలయం లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం రెండు గంటలకు కొత్త మార్కెట్ యార్డు నుంచి పాదయాత్ర ఉంటుందన్నారు స్థానిక కళామందిర్ సెంటర్‌లో బహిరంగ సభ ఉంటుందని చెప్పారు. యాత్రలో యాత్రలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభలో పార్లమెంటరీ పార్టీ నేత విజయసాయిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతారని, రాష్ట్ర వైద్య ఆరో గ్యశాఖ మంత్రి విడదల రజిని, గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సి మర్రి రాజశేఖర్ పాల్గొంటా రన్నారు.

కేక్ కట్ చేస్తున్న బొర్రా అప్పారావు

యువతకు స్ఫూర్తి పద్మవిభూషణ్ చిరంజీవి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నేటి యువతకు స్ఫూర్తి ప్రదాత పద్మవిభూషణ్ చిరంజీవి అని జనసేన పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బొర్ర వెంకట అప్పారావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం చిరంజీవికి పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించిన నేపథ్యంలో సత్తెనపల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం వద్ద మెగా అబి మానులు ఆదివారం టపాసులు పేల్చి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ చిరంజీవికి పద్మ విభూషణ్ ప్రకటించడంపై కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.రాబోయే రోజుల్లో భారతరత్న తీసుకోవాలని ఆకాంక్షించారు రక్తదానం, నేత్రదానం, పకతి వైపరీత్యాలు జరిగిన అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని. కరోనా కాలంలో ఆక్సిజన్ సెంటర్లు ఏర్పాటు చేసి ఎంతో మంది ప్రాణాలను చిరంజీవి కాపాడారని అని కొనియాడారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు పద్మ విభూషణ్ రావడం పై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. సాంబశివరావు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-అమరావతి

మండల లోని పోలింగ్ కేంద్రాలను ఆది వారం సిఐ ఏవి బ్రహ్మం పరి శీలించారు. పోలింగ్ కేం ద్రాల వద్ద ఉన్న సౌక ర్యాలను, పరిసర ప్రాం తాల్లో ఉన్న పరిస్థితులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల సమయంలో పోలీస్ పహారాకు ఎటువంటి ఇబ్బం దులు కలగకుండా చూసుకునేందుకు ప్రస్తుతం పరి శీలిస్తున్నామని బ్రహ్మం తెలిపారు.

అమరావతి నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-అమరావతి

అమరావతి ఎస్ఐ గా కె.రంగారావు బాధ్యతలను ఆదివారం స్వీకరించారు. ఇటీ వల జరిగిన బదిలీల్లో ప్రకాశం జిల్లా నుంచి వచ్చారు. గతంలో ఈయన మార్కూరు, ఒంగోలు, అద్దంకి తదితర ప్రాంతాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.రంగారావు అమరావతి సీఐ బ్రహ్మం ను మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు.

రూ.6.63 కోట్ల 'ఆసరా' చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-పెదకూరపాడు

పెదకూరపాడు స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణలో ఆదివారం వైఎస్ ఆర్ ఆసరా చెక్కులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు పంపిణీ చేశారు. పెదకూర పాడు మండలంలోని 730 డ్వాక్రా సంఘాలకు రూ.6.63 కోట్ల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచి చేయాలన్న సంకల్పం ఉంటే ప్రజలకు మంచి జరుగుతుందని, నాలుగున్నరేళ్లలో ప్రజలకు మేలు చేయగలిగామన్నారు. కరోనా కష్ట కాలంలోనూ సంక్షేమ పథకాలు ఆపకుండా అమలు చేశామన్నారు. సీఎం జగన్ 2 లక్షలకు పైగా ఉద్యోగాలివ్వడమే కాకుండా సచివాలయ వ్యవస్థతో పాంసేవలను గడప ముందుకే తెచ్చారన్నారు. రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ సెంటర్లతో ప్రజా సంక్షేమానికి అసలైన అర్థం చెప్పారన్నారు. పెదకూరపాడు నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ జరిగిన అభివృద్ధి ఈ నాలుగున్నరేళ్లలో జరి గిందన్నారు. సుమారు రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేశామన్నారు. నియోజకవర్గంలో అన్ని రోడ్లను బాగు చేశానన్నారు. నియోజకవర్గ ప్రజల చిరకాల కోరిక ప్రకారం అమరావతి - బెల్లంకొండ డబుల్ లేన్ రోడ్డు పూర్తి చేస్తున్నామని, రూ.23 కోట్లతో నియోజకవర్గంలో ఆస్పత్రులు నిర్మించామన్నారు. భవిష్యత్తులో పులిచింతల బ్యాక్ వాటర్ నుంచి క్రోసూరు, అచ్చంపేట, బెల్లంకొండ మండలాల రైతులకు సాగునీరు అందించే ప్రాజెక్టు చేపట్టబోతున్నట్లు చెప్పారు.

ఆసరా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్లస్టర్, బూత్, యూనిట్ ఇంచార్జి ఇంటిగ్రేటెడ్ శిక్షణ సమావేశం లో మాట్లాడుతున్న అరవింద బాబు

దొంగ ఓట్లు తొలగించేలా ఒత్తిడి తీసుకురండి

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టిడిపి క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, బూత్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌ల ఇంటిగ్రేటెడ్ శిక్షణ సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల నిర్వహణ అంశంపై క్లస్టర్ ఇన్ -చార్జ్, బూత్ ఇన్-చార్జ్,యూనిట్ ఇన్ చార్జిలకు సలహాలు, సూచనలు ఇచ్చారు.ప్రతి ఒక్కరూ పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాలని, కొత్త ఓట్లు చేర్పించాలని,డబుల్ ఎంట్రీలను,దొంగ ఓట్లను గుర్తించి వాటి తొలగింపునకు అధికారులపై ఒత్తిడి తేవాలన్నారు.గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ఎన్నికల యుద్ధంలో సైనికుడిగా పని చేయాలని సూచించారు. కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక పదవులతో సత్కరిస్తామన్నారు. అధికార పార్టీ నాయకుల సౌలభ్యం కోసం పోలింగ్ బూత్‌లను మార్చు కొని రిగ్గింగ్ చేసే అవకాశాలు ఉన్న చోట్ల పోలింగ్ బూత్ మార్పు అంశంపై అధికారులకు ఫిర్యాదు చేయాలని, అధికారులు వినని పక్షంలో పోరాటం చేసి పోలింగ్ బూత్‌ల మార్పును అడ్డగించాలన్నారు. ప్రజలకు మేలు జరగాలంటే ఈ రాక్షస పాలన నుంచి విముక్తి పొందేందుకు కష్టపడి పనిచేయాలని చెప్పారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు జి. కోటేశ్వరరావు,వి.సింహాద్రి యాదవ్,మండల అధ్యక్షులు పి.జగయ్య,బండరుపల్లి విశేశ్వరవు, పట్టణ ప్రధాన కార్యదర్శి జి. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెగా డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఉపాధ్యాయుల ఉద్యోగాల భర్తీ కోసం రానున్న జూన్ నాటికి ఖాళీ కానున్న వాటితో కలిపి 50 వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. సత్తెనపల్లి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో 50, 577 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో గతేడాది ప్రక టించిందని తెలిపారు. ముఖ్యమంత్రి జగ న్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర సమయంలో రాష్ట్రంలో 23 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని చెప్పారని గుర్తు చేశారు. ఇప్పుడు మాత్రం కేవలం 6 వేలు ఉద్యోగాలు మాత్రమే ఖాళీగా ఉన్నాయని, శాసనమండలిలో అసత్య సమాధానాలు చెప్పించారని విమర్శించారు. ఆర్థిక రాజకీయ అవసరాల కోసం పదవీ విరమణ వయస్సు 60 నుంచి 62 ఏళ్లకు పెంచి నిరుద్యోగులను అన్యాయం చేశారని, ఏటా జ్యాబ్ క్యాలెండర్ ఇస్తామని చెప్పి నాలుగేళ్లుగా ఒక్క నోటిఫికేషన్ ఇవ్వకుండా కాల యాపన చేశారని విమర్శించారు. మంత్రి బొత్స సత్య నారాయణ డీఎస్సీ విడుదల చేస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా నేటికీ ఆ మాటకు ముఖ్య మంత్రి కట్టుబడి లేరన్నారు. ఇదిఇలావుంటే నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతూ వివిధ సంఘాల నాయకులు విజయవాడలో చేస్తున్న దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని ఖండించారు.

ఉద్యోగుల సమ్మెలో పాల్గొన్న అట్లూరి విజయ్ కుమార్

ఉద్యోగుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

ప్రజాశక్తి - నరసరావుపేట.

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ లో పని చేస్తున్న అన్ని ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల లక్ష్య సాధన కోసం డిఆర్‌డిఎ వైయస్సార్ క్రాంతి పదం ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ అట్లూరి విజయ్ కుమార్ మద్దతు తెలిపారు. ఆ సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిలపక్షంతో కలిసి పోరాటం చేసే దిశగా ముందుకు నడు స్తామన్నారు. అన్ని వర్గాల వారిని ముఖ్యంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగస్తులను అనేక ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో వారు చేసే ఉద్యమాలకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలుస్తుందని చెప్పారు.

మైనారిటీలను టీడీపీ లోకి ఆహ్వానిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ

వైసిపి నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి పట్టణానికి చెందిన మైనారిటీ నేతలు కార్యకర్తలు ఆదివారం టీడీపీ లో చేరారు. 26వ వార్డుకు చెందిన 100 కుటుంబాలకు చెందిన మైనారిటీ లు వైసిపిని వీడారు. సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారికి పసుపు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ముందుగా మైనారిటీ నాయకులు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కన్నా మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి అన్ని వర్గాలను మోసం చేశారని విమర్శించారు.

29న వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చదువుకున్న యువత ప్రధాన సమస్య పేదరికం నిరు ద్యోగమేనని యువతను మోసం చేసిన కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దింపాలని ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీ నర్ ఎస్‌కెసుభాని అన్నారు. స్థానిక నరసరావుపేట సెంట రులోని సిపిఐ కార్యాలయంలో ఆదివారం జరిగిన విలేకరుల స మావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల తీరును నిరసిస్తూ పోరాటాలకు సిద్ధమై, హక్కులను కాపాడు కోవడం కోసం వాయిస్ ఆఫ్ యంగ్ ఇండియా సదస్సును ఈ నెల 29 వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా వాల్ పోస్టర్లను వి డుదల చేశారు. ఈ సదస్సుకు యువత, నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావా లని కోరారు. సమావేశంలో చిలకలూరిపేట ఎఐవైఎఫ్ నాయకులు మల్లి.కార్జున్, నవీన్, రవివర్మ పాల్గొన్నారు.

చేతిరాతపై శిక్షణ అభినందనీయం

చేతిరాత పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేస్తున్న రవీంద్రనాథ్‌రెడ్డి, తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు జిల్లాలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో పని చేస్తున్న ఉపాధ్యాయులతో ఏర్పడిన గుంటూరు క్యాలీగ్రఫీ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఆదివారం బ్రాడీపేటలోని మాజేటి గురవయ్య హైస్కూల్ ఆడిటోరియంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు రాష్ట్రస్థాయిలో చేతిరాత నైపుణ్యంలో పోటీలను నిర్వహించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఉప్పాల రామమోహనరావు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ టెక్స్ట్‌బుక్స్ డైరెక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఒక బృందంగా ఏర్పడి, చేతిరాత నైపుణ్యంలో విద్యార్థులతో పాటు తోటి ఉపాధ్యాయులను తీర్చిదిద్దుతున్న తీరు అభినందనీయమన్నారు. క్యాలిగ్రఫీ శిక్షకులను సమన్వయపరచుకుని, తమ సొంత ఖర్చుతో మెటీరియల్ సమకూర్చుకుని సెలవు రోజుల్లో వేర్వేరు ప్రాంతాలకు వెళ్లి, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులకు చేతిరాతను అందంగా మార్చుకోవడంపై శిక్షణ ఇస్తున్న తీరు ఉపాధ్యాయ లోకానికే ఆదర్శనీయమన్నారు. చేతిరాతను అందంగా మలచుకోవడం ద్వారా చదువుపై ఏకాగ్రత పెంచుకుని, విద్యార్థులు విజ్ఞానవంతులుగా రాణిస్తున్నారని అన్నారు. పాఠశాలలపై ప్రభుత్వం చేస్తున్న ఖర్చు, ఆధునిక సదుపాయాలకు తోడు వత్తిపట్ల అంకితభావం కలిగిన ఉపాధ్యాయులు గుంటూరు జిల్లా నుంచి చిన్నగా ప్రారంభించిన చేతిరాత నైపుణ్య శిక్షణ ప్రస్తుతం ఒక ఉద్యమంలా మారి ఇతర జిల్లాలకు వ్యాపించిచడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ పరంగా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలో డీఈవోగా పని చేసిన పిల్లి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు సామాజిక బాధ్యతతో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని అన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రం, జ్ఞాపిక, ప్యాడ్‌తో పాటు హాజరైన విద్యార్థులకు ప్రశంసాపత్రం, ప్యాడ్ అందజేశారు. కార్యక్రమంలో ఉర్దూ డిఐఎమ్‌డీ ఖాసిం, స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎస్ఓసీపి.శ్రీనివాసరావు, క్యాలీగ్రఫీ శిక్షకులు రామారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసిపి నుండి టిటిపిలోకి చేరిక

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి నియోజకవర్గంలోని వైసిపికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు ఆదివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. వైసిపి నుండి మంగళగిరి రూరల్ మండలం నవులూరుకు చెందిన మాజీ ఎంపిటిసి షేక్ హసన్‌తో పాటు 50 కుటుంబాలు, కాంగ్రెస్ నుండి నవులూరుకు చెందిన రుద్ర శ్రీనివాసరావుతో పాటు 10 కుటుంబాలు, వైసిపి నుండి చిర్రావూరుకు చెందిన మక్కపాటి ఏసు ప్రసాద్‌తో పాటు 60 కుటుంబాలు, మంగళగిరి పట్టణం 24వ వార్డుకు చెందిన ఉజ్జురి నాగేంద్రంతో పాటు 60 కుటుంబాలు, మంగళగిరి రూరల్ ఆత్మకూరుకు చెందిన వైసిపి నేత తేలు ఫిరోజ్ నానితో పాటు 50 కుటుంబాలు, దుగ్గిరాల మండలం చింతలపూడికి చెందిన మాజీ సర్పంచులు డోల శివగంట బాబు, రాయపూడి కోటేశ్వరరావుతో పాటు 10 కుటుంబాలు, ఉండవల్లికి చెందిన 30 మంది మహిళలు, తాడేపల్లి పట్టణం 8వ వార్డుకు చెందిన అనుమోలు సాంబయ్య, చింతలపూడి కిలేనమ్మతో పాటు 30 కుటుంబాలు, 22, 23వ వార్డుల నుండి లాకా తిరుపతయ్య యాదవ్, లాకా కృష్ణ యాదవ్‌తో పాటు 70 కుటుంబాలు, మరో 30 కుటుంబాలు, 10వ వార్డుకు చెందిన వైసిపి నేత జెట్టి శివతో పాటు 30 కుటుంబాలు, 17, 20 వార్డులకు చెందిన వైసిపి నేత మహ్మద్ సలీంతో పాటు 55 కుటుంబాలు, 3వ వార్డుకు చెందిన అన్నూరి జార్జ్, వనమా దిలీప్, ఇసుకపల్లి శ్రీను, మేడికొండ సంతోష్, అన్నూరి వివేక్ తో పాటు 30 కుటుంబాలు, తాడేపల్లి 12వ వార్డుకు చెందిన రెడ్డి నిర్మల, బాజితో పాటు 30 కుటుంబాలు ఉన్నాయి. కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కూచిపూడి నృత్య కళాకారులకు సత్కారం

ప్రజాశక్తి - మంగళగిరి

సత్కారం పొందుతున్న నృత్య కళాకారులు

మంగళగిరిలోని శ్రీ నటరాజ నత్యాలయం వ్యవస్థాపకులు బట్టు తిరుమల కల్యాణి, తన శిష్య బృందంతో గతేడాది డిసెంబర్ 24వ తేదీన హైదారాబాద్‌లోని భారత్ అకాడమీలో జరిగిన కూచిపూడి కళావైభవం, మహా బృందవైభవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదైంది. ఈ సందర్భంగా కళాకారులను ఆదివారం మంగళగిరిలోని రామనాథం చినకోటయ్య శివపార్వతమ్మ వృద్ధుల సేవాశ్రమంలో ఆశ్రమ అధ్యక్షులు రామనాథం వెంకటేశ్వరరావు సత్కరించారు. ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి పాల్గొని అభినందించారు. మంగళగిరికి చెందిన కూచిపూడి నృత్య కళాకారులైన విట్టంశెట్టి జాహ్నవి, విట్టంశెట్టి మోక్షశ్రీ, మేడి భవ్యహరివర్ధిని, కొల్లి యశస్వి నీరజ, ఆకురాతి దీక్ష, గుల్లదుర్తి గోకుల, తుమ్మలచర్ల దీపిక, మనస్విని, మల్లవరపు సుదీప్తి, చిట్టేల శ్రీభార్గవి, రామనాథం అమత, కూరపాటి సింధు, కొల్లి భార్గవి సత్కారం పొందారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎం.వెంకటేశ్వరరావు, ఆర్.సాంబశివరావు, డి.సాంబశివరావు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్‌లో కెఎల్‌యు విద్యార్థులకు పతకాలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పతకాలతో కెఎల్‌యు విద్యార్థులు

ఎయిర్ రైఫిల్ షూటింగ్‌లో కెఎల్‌యు డీమ్డ్ యూనివర్సిటీ విద్యార్థులు తనీష్ మురళీధర్ బంగారు పతకం, నేలపల్లి ముఖేష్ వెండి పతకం సాధించారని వర్సిటీ క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్ ఆదివారం తెలిపారు. ఈనెల 19వ తేదీ నుండి 30వ తేదీ వరకు చెన్నైలోని వెలచ్చేరి అన్నా గార్డెన్‌లో జరిగిన 6వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో 24 మీటర్ల దూరంలోని లక్ష్యాన్ని షూట్ చేసిన బిబిఎ మొదటి సంవత్సరం విద్యార్థి తనీష్ మురళీధర్ బంగారు పతకం సాధించగా, సిఎస్ ఐటి రెండవ సంవత్సరం విద్యార్థి నేలవల్లి ముఖేష్ వెండి పతకం సాధించినట్లు తెలిపారు. వీరిని వర్సిటీ వైస్ ఛాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ ప్రో వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్ హనుమంతరావు, క్రీడల అసోసియేట్ డీన్ డాక్టర్ కె.హరికిషోర్, వ్యాయామ అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించారు.

రత్నగిరి నగర్‌లో సిసి రోడ్లు, డ్రెయిన్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలోని శివారు ప్రాంతాలు, విలీన గ్రామాల అభివద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు తెలిపారు. ఆదివారం ప్రత్తిపాడు నియోజకవర్గ పరిధిలోని 40వ డివిజన్‌లోని పలకలూరు రోడ్డులోని రత్నగిరి నగర్‌లో రూ.1.23 కోట్లతో సిసి రోడ్డు, సిసి డ్రెయిన్లకు స్థానిక ప్రజలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఈ రహదారి నిర్మాణం ద్వారా స్థానిక ప్రజలకే కాక, పల్నాడు జిల్లా వెళ్లటానికి ఎంతో అనువుగా ఉంటుందని చెప్పారు. ఈ ప్రాంతంలో రోడ్డు మార్జిన్లలో ఆక్రమణలను తొలగించి, రోడ్డు విస్తరణ చేపట్టినట్లు చెప్పారు. నగరంలోని అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు ప్రాధాన్యతా క్రమంలో పార్టీలకతీతంగా నిర్వహిస్తున్నామని అన్నారు. ట్రాఫిక్ రద్దీ దృష్ట్యా ప్రధాన రహదారుల విస్తరణ పనులు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వైసిపి ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త బలసాని కిరణ్‌కుమార్, స్థానిక కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, నాయకులు పిల్లి నాగేశ్వరరావు, బొందలపాటి వెంకటేశ్వర్లు (ఇంద్ర) పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా

సోమవారం 29 జనవరి 2024

వైద్య సేవలు అందిస్తున్న వైద్య బృందం

న్యూ లైఫ్ చిల్డ్రన్ హాస్పిటల్ ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - తెనాలి

పట్టణానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్యశాల న్యూ లైఫ్ చిల్డ్రన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం బాపట్ల జిల్లా భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులిచ్చారు. శిబిరంలో జెడ్‌పిటిసి బాలాజీ, ఉదయ భాస్కర్, ఎంపిపి లలిత మల్లేశ్వరరావు పాల్గొన్నారు. వెల్లటూరు, పరిసర ప్రాంత గ్రామాల నుంచి వైద్య సేవలు పొందారు. పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ రాధిక, డాక్టర్ కె.టి.ఎస్ శ్రీనివాసరావు, డాక్టర్ అఖిల్ గారపాటి వైద్య సేవలు అందించారు. న్యూ లైఫ్ చిల్డ్రన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ రాజశేఖర్ కుప్పా, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.

శరణాలయంలో బాలలకు అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

వైసిపి నాయకులు తాడిబోయిన సురేష్ యాదవ్ తల్లి తాడిబోయిన సావిత్రి వర్ధంతిని పురస్కరించుకొని చినకాకాని షైన్ ఆనంద శరణాలయంలో ఆదివారం భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు తాడిబోయిన సుబ్బారావు, దానబోయిన నాగయ్య, దొడ్డక కృష్ణ, అన్నపురెడ్డి రామకృష్ణారెడ్డి, టి.విష్ణు, ఎన్.బాజీ యాదవ్ పాల్గొన్నారు.



ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మానవ సేవ సంస్థ ఆధ్వర్యంలో మంగళగిరి మండలం నిడమర్రులోని జడ్పీ హైస్కూల్ ప్రాంగణంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగర సురేష్ కుమార్‌ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం జరిగింది. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గంజి చిరంజీవి, నాయకులు డి.వేమారెడ్డి హాజరయ్యారు. శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ మాట్లాడుతూ మానవ సేవా సంస్థ ద్వారా వంగర సురేష్ కుమార్ వేల మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమన్నారు. సురేష్ కుమార్ మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా యువతకు ఉచితంగా కంప్యూటర్ల శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఈ సందర్భంగా 800 మందికి పైగా వైద్యసేవలు పొందగా వీరికి డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ శశిధర్, డాక్టర్ అనూష, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ వినోద్ పరీక్షలు చేశారు. వైసిపి మండల అధ్యక్షులు ఎం.శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మణ్‌రెడ్డి, శేషారెడ్డి, రమేష్, రవికుమార్, సుధాకర్, శ్రీను, వెంకటాద్రి పాల్గొన్నారు.

ఇంటర్ ఫీజు చెల్లింపునకు నేటితో ముగియనున్న గడువు

ప్రజాశక్తి-గుంటూరు

ఈ ఏడాది మార్చిలో జరిగే ఇంటర్ పరీక్షలకు ఇప్పటి వరకూ పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు ఈనెల 29వ తేదీ (సోమవారం) సాయంత్రం 5 గంటలలోపు తత్కాల్ స్కీమ్ కింద రూ.3 వేలు అపరాధ రుసుం విధించి పరీక్షలు హాజరు కావొచ్చని ఇంటర్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి జి.కె.జుబేర్ తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన జారీ చేశారు. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల సూచించారు.

ఘనంగా గ్రంథాల ఆవిష్కరణ సభ

ప్రజాశక్తి - గుంటూరు

'యద్దనపూడి సులోచన రాణి సాహిత్య వివేచన', రాయలసీమ తొలితరం నవల ఎంవి పాపన్న గుప్త రచించిన 'భానుమతి' పునర్ముద్రణ పుస్తకాల ఆవిష్కరణ సభ నగరంపాలెంలోని బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి వైశ్య హాస్టల్ సమావేశ మందిరంలో బొమ్మిడాల శ్రీ కృష్ణమూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. పలువురు ప్రముఖ రచయితలు, కవులు, సాహిత్యాభిమానుల నడుమ జరిగిన సభకు ఆకాశవాణి మాజీ సంచాలకులు, సులోచన రాణి సాహిత్య వివేచన గ్రంథ సంపాదకులు డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ అధ్యక్షత వహించారు. గ్రంథాలను బొమ్మిడాల శ్రీకృష్ణమూర్తి ఆవిష్కరించారు. ప్రముఖ రచయిత్రి సరోజినీ ప్రేమ్ చంద్ మాట్లాడారు. యద్దనపూడి సులోచనారాణి సాహిత్య రచనలపై ప్రసంగించారు. భానుమతి నవలపై ప్రముఖ నాటక రచయిత, 2023 రాష్ట్ర ప్రభుత్వ నంది అవార్డు గ్రహీత పిన్నమనేని మృత్యుంజయరావు విశ్లేషించారు. సభను సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ పర్యవేక్షించారు.

ఆలోచింప చేస్తున్న నాటికలు

ప్రజాశక్తి-గుంటూరు

నాటకాలు చూడటం వల్ల కలిగే ఆనందంతో మనిషి జీవితకాలం పెరగటంతోపాటు, ఆరోగ్యంగా జీవిస్తారని ప్రముఖ హృద్రోగ నిపుణులు డాక్టర్ కారుమూరి శ్రీనివాసరెడ్డి అన్నారు. గుంటూరు కళాపరిషత్ 26వ వార్షిక నాటకోత్సవాల్లో భాగంగా రెండోరోజైన ఆదివారం జరిగిన ప్రారంభ సభలో శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ లండన్ వగైరా దేశాలలో నాటకాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. కళాపరిషత్ గౌరవాధ్యక్షులు వల్లూరి తాండవకృష్ణ మాట్లాడుతూ యువత నాటకాలపై ఆసక్తి పెంచుకోవాలన్నారు. చెరుకూరి సాంబశివరావు మాట్లాడుతూ గుంటూరు కళాపరిషత్‌కు మంచి పేరు ఉందన్నారు. కళాపరిషత్ ఉపాధ్యక్షులు నాయుడుగోపి మాట్లాడుతూ ఎంతోమంది సహకారంతో కళాపరిషత్ ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు షేక్.సైదా, పోపూరి శివరామకృష్ణ పాల్గొన్నారు. వెలగవేరు థియేటర్ ఆర్ట్స్ వారు 'రాతి' నాటిక ప్రదర్శించారు. ప్రకృతి విషయంలో, ఎదుటి మనిషి విషయంలో మనిషి వైఖరి సరిగా ఉండట్లేదనే సందేశాన్ని నాటిక ద్వారా తెలిపారు. పోలుదాసు శ్రీనివాసరావు రచించి, దర్శకత్వం వహించారు. తర్వాత మనిషి జీవితం పుట్టుక నుండి చావు దాకా బంధాలతో సాగుతుందని తెలియజేస్తూ మైత్రి కళానిలయం విజయవాడ వారు 'బంధం' నాటిక ప్రదర్శించారు. మాడుగుల రామకృష్ణ రచించగా టి.వి.పురుషోత్తమ్ దర్శకత్వం వహించారు. వృద్ధాప్యంలో మనిషి ఎంత ఆత్మస్థైర్యంతో నిలబడతాడో తెలియజేస్తూ గంగోత్రి పెదకాకాని వారు ప్రదర్శించిన 'మాజీ యువకులు' నాటికను డాక్టర్ బొక్కా శ్రీనివాసరావు రచించగా, నాయుడుగోపి దర్శకత్వం వహించారు.

వచ్చే ఎన్నికల్లో వినుకొండ నుండి పోటీ

- అంతా నేనే చేశాననే అహంకారం పనికి రాదు : మక్కెన మల్లికార్జునరావు
- వినుకొండ అభివృద్ధిలో అందరూ ఎమ్మెల్యేలు భాగస్వాములే

ప్రజాశక్తి - వినుకొండ

విలేకర్లతో మాట్లాడుతున్న మక్కెన మల్లికార్జునరావు

వచ్చే ఎన్నికల్లో వినుకొండ నుంచి తాను పోటీ చేస్తానని, అభిమానులతో చర్చించి త్వరలోనే నిర్ణయాన్ని ప్రకటిస్తానని మాజీ ఎమ్మెల్యే, వైసిపి నాయకులు మక్కెన మల్లికార్జునరావు తెలిపారు. వినకొండ నియోజకవర్గ అభివృద్ధి అంతా తానే చేశానంటూ వంటెద్దు పోకడతో వెళుతున్నారని, రాజకీయాల్లో వ్యక్తిగత అహంకారం పతనానికి దారితీస్తుందని వ్యాఖ్యానించారు. తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. వినుకొండ ఎమ్మెల్యేలుగా ఇప్పటివరకు పది మంది చేశారని, మరో పదకొండు వ్యక్తి రావటం అనివార్యమనే విషయం కొందరు తెలుసుకుంటే మంచిదని అన్నారు. వినకొండకు మొట్టమొదటి ఎమ్మెల్యే మహాకవి, ఉద్యమ పోరాట యోధుడు పులుపుల వెంకట శివయ్య నుండి నేటి వరకు పనిచేసిన ఎమ్మెల్యేలు అందరూ వినకొండ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన వారేనని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా చేసినప్పుడు పంచాయతీగా ఉన్న వినుకొండను మున్సిపాల్టీగా రూపాంతరం చేసి రూ.100 కోట్లతో అభివృద్ధి పనులు చేయించానని అన్నారు. రక్షిత నీటి పథకాన్ని తెచ్చి పట్టణంలో పైప్‌లైన్ ఏర్పాటే కాకుండా 6 ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి, సింగర చెరువు విస్తీర్ణాన్ని పెంచి తాగునీరు ఇచ్చామన్నారు. అందరి కృషితోనే వినుకొండ అభివృద్ధి అయ్యిందని, అయితే 'అంతా నేనే చేశాను.. అపర భగీరథుణ్ణి' అంటూ అహంకారంగా మాట్లాడితే ప్రజలు సరైన బుద్ధి చెబుతారని అన్నారు. ప్రతి ఎమ్మెల్యేకీ విజయాలు, వైఫల్యాలు ఉంటాయని అన్నారు. తన హయాంలో వినుకొండ పట్టణానికి రూ.100 కోట్లు, నియోజకవర్గానికి రూ.300 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేయగా జీవి ఆంజనేయులు హయాంలో సిసి రోడ్లు, బ్రిడ్జిలు వేశారని అన్నారు. గౌరవ ప్రదమైన రాజకీయాలు చేసి మంచి నాయకునిగా గుర్తింపు తెచ్చుకోవాలేగాని వ్యక్తి గత విమర్శలు దూషణలు సరికాదని అన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో ఒకేషనల్ అవార్డుల ప్రదానం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

సంక్షేమమే ధ్యేయంగా సేవలందిస్తున్న రోటరీ క్లబ్ వైకుంఠపురం సేవలు మరువలేనివని ప్రముఖ వైద్యులు ఎన్ఆర్ఐ డాక్టర్ బాబు వడ్లమూడి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం ఆధ్వర్యంలో ఆదివారం 2024 ఒకేషనల్ ఎక్సలెన్సీ అవార్డులు ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. స్థానిక టూ టౌన్ పోలీస్ స్టేషన్ రోడ్డు రోటరీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గంలో ప్రముఖులను, విభిన్న రంగాల్లో సేవలందిస్తున్న పలువురు సేవకులను రోటరీ అవార్డులతో సత్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన మాజీ జిల్లా గవర్నర్ టి.రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ విదేశాల్లో సైతం రోటరీక్లబ్ లాంటి స్వచ్ఛంద సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రోటరీ క్లబ్ ద్వారా పలు ఆస్పత్రుల్లో కేన్సర్ రోగులకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామన్నారు. నామినల్ ఫీజులతో పలు ఆసుపత్రుల్లో పేషెంట్లకు డయాలసిస్ యూనిట్లను స్థాపించామని చెప్పారు. రాయపూర్, సిద్దిపేట ప్రాంతాల్లో సత్యసాయి సంజీవని ఆసుపత్రికి భారీగా విరాళాలు అందించి పేదలకు బాసటగా నిలిచిందన్నారు. ఆపరేషన్ థియేటర్లో నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు. గ్రామీణ పాఠశాల విద్యార్థులకు 3 వేలు సైకిళ్లు రోటరీ సంస్థ ద్వారా పంపిణీ చేశామన్నారు. స్టీలకు 800 కుట్టు మిషన్లు అందించినట్లు తెలిపారు. నాలుగు చతురస్రాకారాల ద్వారా రోటరీ క్లబ్బు సభ్యుల ఎంపిక జరుగుతుందన్నారు. అంతర్జాతీయ సిద్ధాంతాల ద్వారా రోటరీ ముందడుగు వేస్తుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో తెనాలి ప్రభుత్వ ఆసుపత్రిలో హెడ్‌నర్స్ సిహెచ్ శారదా దేవి, తెనాలి మున్సిపాలిటి శానిటరీ సూపర్వైజర్ ఎం.సురేంద్ర, జర్నలిస్టు టి.శేషగిరిరావు, పోస్టల్ అసిస్టెంట్ వి.కృష్ణయ్య, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ ఎస్.శారద, రైతు వై.బాపారావు, తెనాలి ఆర్టీసీ మెకానికల్ సూపర్వైజర్ ఎస్.రవీంద్రారెడ్డి, అడ్వకేట్ టి.వెంకటేశ్వరరావు, మెకానిక్ ఎవిఎల్ సంపత్ రాయుడు, ఎన్.సాంబయ్య, తెనాలి రూరల్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వి.శ్రీనివాసరావు, హెల్పింగ్ సోల్జర్స్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ ఎస్.కె ఇనయతుల్లా, పౌరాణిక నటి సిహెచ్ శివపార్వతి, సినీ ఆర్టిస్ట్ విజయలక్ష్మి, వెయిట్ లిఫ్టర్ పి.వెంకటేశ్వరరావు తదితరులను రోటరీ క్లబ్ సన్మానించింది. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళికృష్ణ, రోటరీ క్లబ్ తెనాలి వైకుంఠపురం ప్రెసిడెంట్ పి.రాంబాబు, కొల్లా సింగారావు, ఎన్.వెంకటేశ్వరరావు, కెఎల్ జగదీశ్వరాంబ పాల్గొన్నారు.

మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు సిఐటియులో చేరిక

ప్రజాశక్తి-గుంటూరు

సభలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

గుంటూరు నగరపాలక సంస్థలో పని చేస్తున్న వాటర్‌వర్క్స్, వెహికల్ షెడ్ డ్రైవర్లు, ఇతర విభాగాలకు చెందిన ఇంజినీరింగ్ కార్మికులు దాదాపు 100 మంది సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘంలో చేరారు. ఈ సందర్భంగా పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు రాచూరి వేణు అధ్యక్షతన జరిగిన సభలో ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు మాట్లాడారు. సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘంలో కొత్తగా చేసిన కార్మికులకు స్వాగతం పలికి, అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం నిర్విరామ కృషి చేస్తోందని అన్నారు. ఇటీవల జరిగిన 16 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం, మంత్రులు ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలు చర్చ కూడా చేయకపోతే పట్టుబట్టి ఇంజినీరింగ్ కార్మికుల సమస్యలపై చర్చించేట్లు చేసి, వారి జీతభత్యాలు నిర్ణయించేందుకు 9 మంది ఐఎఎస్‌లు, ఇతర అధికారులతో కమిటీ వేసేలా కృషి చేశామని వివరించారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి సిఐటియు అనుబంధ మున్సిపల్ కార్మిక సంఘం పోరాడుతోందని తెలిపారు. మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమస్యల పరిష్కారం అయ్యేంత వరకు సిఐటియు పోరాటం చేస్తుందని అన్నారు. సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.ఎస్.చెంగయ్య, ఇంజినీరింగ్ విభాగం కన్వీనర్ పూనేపల్లి శ్రీనివాసరావు, జిల్లా నాయకులు భూషమ్మ, వెంగమ్మ, కోటయ్య, గుంటూరు నగరపాలక సంస్థ వెహికల్ షెడ్ కమిటీ కన్వీనర్ వై.ప్రభుదాసు, వాటర్ వర్క్స్ విభాగం నాయకులు ఎస్.నాగేశ్వరరావు, వై.బాల, సురేష్, డ్రైవర్లు కె.మరియదాసు, ఎస్.శ్రీబాలప్రసాద్, బాలశౌరిరెడ్డి, జి శ్రీనివాసరావు, జశ్వంత్, ప్రవీణ్ పాల్గొన్నారు.

రాత పోటీల్లో రజని ప్రతిభ

ప్రజాశక్తి-తాడేపల్లి : పట్టణంలోని ఎంపియుపి ఉర్దూ పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి రాత పోటీల్లో ప్రతిభ చూపారు. ఆదివారం గుంటూరులోని మాజేటి గురవయ్య కాలేజీలో జరిగిన పోటీలో నులకపేట ఉర్దూ పాఠశాలకు చెందిన రజని ద్వితీయ స్థానం సాధించగా హెచ్ఎం షాజీర్, ఉపాధ్యాయులు ఎం.రవిబాబు, అన్నపూర్ణ, ఎస్కె షాహిద్ అలీ అభినందనలు తెలిపారు.